తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 08 మార్చి 2025 | పేజీలు-19

## జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి



3

# రెచ్చిపోతున్న మాఫియా





- అచ్చంపేట పట్టణ కేంద్రమే బియ్యం మాఫియాకు అడ్డా
- డీలర్ షాప్ వద్ద, టాటా ఏసీలో తరలిస్తుండగా
- పిడిఎస్ బియ్యంతో సహా, వాహనాన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలింపు
- విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించిన పోలీసులు
- బియ్యం మాఫియా కి ఎవరు సహకరిస్తున్నారని సర్వత్ర విమర్శలు ఉన్నాయి?

**నాగర్ కర్నూల్ మార్చి 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

రెచ్చిపోతున్న రేషన్ బియ్యం అక్రమ మాఫియా గురువారం రాత్రి విశ్వసనీయమైన సమాచారం మేరకు అచ్చంపేట పోలీసులు అచ్చంపేట పట్టణంలోని గాంధీ విగ్రహం ముందర ఉన్న రేషన్ షాపుల వద్ద నుండి బొలెరో వాహనంలో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా బ్లాక్ మార్కెట్కు తరలిస్తుండగా పోలీసులు మువ్పేట దాడులు నిర్వహించి, కంట్రోల్ బియ్యంతో పాటు బులోరా వాహనం తో పాటు డ్రైవర్ను అచ్చంపేట పీఎస్ తరలించిన సంఘటన చోటుచేసుకుంది, ఇదిలా ఉండగా అచ్చంపేట ఎస్సై రమేష్ వివరాల మేరకు ఇలా ఉన్నాయి విశ్వసనీయమైన సమాచారం మేరకు, పాత బజార్ గాంధీ విగ్రహం ముందర ఉన్న రేషన్ షాపులో, వద్ద బులోరా వాహనంలో పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా, అక్కడ చేరుకొని, పోలీస్ స్టేషన్ కు వాహనాన్ని తరలించి, బియ్యం అక్రమ రవాణా చేస్తున్న డ్రైవర్ శ్రీకాంత్ గిరిజ , ఉస్మాన్ , ఈ ముగ్గురిపై సెక్షన్ సెవెన్ ఏ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రమేష్ పేర్కొన్నారు. బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురిపై కేసు నమోదుబీ ఎన్ ఫోర్స్ మెంట్ డిటి హేమల నాయక్ - మిగతా2లో

# హైదరాబాద్‌లో మార్చి 8న ‘ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0

- మత్స్య, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ
- కార్యక్రమానికి హాజరు కానున్న కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్
- సహాయ మంత్రులు ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ బఘేల్, శ్రీ జార్జ్ కురియన్

2






## స్టేషన్లలో రద్దీ నియంత్రణపై కీలక నిర్ణయం

### ప్రసార శాఖ, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్

భారత ప్రభుత్వ రైల్వే, సమాచార %డ% ప్రసార శాఖ, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారి సారధ్యంలో ఈరోజు అనగా మార్చి 07 , 025న రైల్వే స్టేషన్లలో జనసమూహ నియంత్రణ నిర్వహణపై ఉన్నత - మిగతా2లో

## రెచ్చిపోతున్న రేషన్ బియ్యం మాఫియా

మొదటిపేజీ తరువాయి

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో, పాత బజార్ గాంధీ విగ్రహం రేషన్ షాపుల నుంచి పేదల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా, పోలీసులు పట్టుకోవడం జరిగిందని, విషయం తెలుసుకున్న అనంతరం అచ్చంపేట పోలీస్ స్టేషన్ కి వెళ్లి, పంచనామా నిర్వహించడం జరిగిందని ఎన్ ఫోర్స్మెంట్ డిటి హేమ్లు నాయక్ పేర్కొన్నారు, వివరాల మేరకు ఇలా ఉన్నాయి, 26 ప్లాస్టిక్ వైట్ బ్యాగ్స్ లలో పదికింటల 40 కేజీల బియ్యాన్ని అక్రమంగా రేషన్ షాప్ నుంచి తరలిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని, అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారిపై క్రిమినల్ సెక్షన్ సెవెన్ సిక్స్ ఏ క్రింద కేసులు వీళ్ళపై గిరిజ భర్త మల్లికార్జున్, అచ్చంపేట, ఉస్మాన్ తండ్రి పేరు జబ్బర్ గ్రామం లక్మారం మండలం తెలకపల్లి, డ్రైవర్ శ్రీకాంత్ తండ్రి వెంకటయ్య గ్రామం తుమ్మన్ పేట్ మండలం బల్మూర్ వీరిపై కేసు నమోదు చేసినట్టు ఎన్ఫోర్స్మెంట్ డిటి హేముల నాయక్ వివరణలో పేర్కొన్నారు.

అచ్చంపేట పట్టణ కేంద్రమే బియ్యం మాఫియా కు అడ్డగా మారింది నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో పడగా విప్పిన బియ్యం మాఫియా.. నేరుగా రాత్రి వేళల్లో డీలర్ షాపుల నుంచి, బియ్యం చిల్లర వ్యాపారుల నుంచి రాత్రి వేళల్లో తమ వాహనాల్లో నింపుకొని, యథేచ్ఛగా అచ్చంపేట పట్టణం నుండి వయా ఉప్పునుంతల మండలం వంగూరు మండలం నుండి కల్వకుర్తికి చేరుకొని, అక్రమ బియ్యాన్ని చేరవేస్తున్నారని, పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా రేయ్ అనగా పగలనగా బియ్యం మాఫియా రెచ్చిపోయి, తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న, సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. పేదల బియ్యాన్ని అరికట్టకపోవడం, అదే క్రమంలో అధికారుల అండదండల ఎవరి కను సైగల్లో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి, తద్వారా ఉన్నత అధికారులు పోలీసు రెవెన్యూ సిబ్బంది ఈ బియ్యం మాఫియాని అడ్డుకట్ట వేయక పోతే పేదల బియ్యం పక్కదారి పట్టే అవకాశాలు అధికంగానే ఉన్నాయి

## స్టేషన్లలో రద్దీ నియంత్రణపై కీలక నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

స్థాయి సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశం లో క్రింది నిర్ణయాలు తీసుకోబడ్డాయి:

1. 60 స్టేషన్లలో శాశ్వత బయటి వేచి ఉండే ప్రాంతాలు :

? 2024 పండుగ సీజన్‌లో, స్టేషన్ల వెలుపల వేచి ఉండే ప్రాంతాలను ఏర్పాటు చేశారు. ఈ వేచి ఉండే ప్రాంతాలు సూరత్ ఉద్నా, పాట్నా మరియు న్యూఢిల్లీలలో పెద్ద సంఖ్యలో జనసమూహాన్ని వేచి ఉండేలా ఏర్పాట్లు చేయబడ్డాయి . రైలు ప్లాట్‌ఫారమ్‌పైకి వచ్చినప్పుడు మాత్రమే ప్రయాణీకులను అనుమతించేవారు.

? మహాకుంభ్ సమయంలో ప్రయాగ్ ప్రాంతంలోని తొమ్మిది స్టేషన్లలో ఇలాంటి ఏర్పాట్లు చేయబడ్డాయి .

? ఈ స్టేషన్ల అనుభవాల ఆధారంగా, దేశవ్యాప్తంగా 60 స్టేషన్లలో స్టేషన్ల వెలుపల శాశ్వత వేచి ఉండే ప్రాంతాలను ఏర్పాటుచేయాలని నిర్ణయించడమైనది. ఇవి అప్పుడప్పుడు భారీ రద్దీని తగ్గిస్తుంది.

? న్యూఢిల్లీ, ఆనంద్ విహార్, వారణాసి, అయోధ్య మరియు పాట్నా స్టేషన్లలో పైలట్ ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి.

? ఈ ఉద్దేశంతో, అకస్మాత్తుగా వచ్చే రద్దీని వేచి ఉండే ప్రాంతంలోనే నియంత్రిస్తారు. రైళ్లు ప్లాట్‌ఫారమ్ వద్దకు చేరుకున్నప్పుడు మాత్రమే ప్రయాణీకులను ప్లాట్‌ఫారమ్‌లపైకి అనుమతించబడతారు. ఇది స్టేషన్లలో రద్దీని తగ్గిస్తుంది.

2. ప్రాప్యత నియంత్రణ:

? 60 స్టేషన్లలో పూర్తి యాక్సెస్ నియంత్రణ ప్రారంభించబడుతుంది.

? ధృవీకరించబడిన రిజర్వ్ టిక్కెట్లు ఉన్న ప్రయాణీకులకు మాత్రమే ప్లాట్‌ఫారమ్‌లకు నేరుగా ప్రవేశం కల్పించబడుతుంది.

? టికెట్ లేని లేదా వెయిటింగ్ లిస్ట్ టికెట్ ఉన్న ప్రయాణీకులు బయట వెయిటింగ్ ప్రాంతంలో వేచి ఉంటారు.

? అన్ని అనధికార ప్రవేశ ద్వారాలను మూసివేయబడతాయి.

3. విశాలమైన పాదచారుల వంతెనలు (ఎఫ్.ఓ.బి ) :

? మీటర్ల వెడల్పు (40 అడుగులు) మరియు 6 మీటర్ల వెడల్పు (20 అడుగులు)కలిగిన ప్రామాణిక పాదచారుల వంతెనలతో రెండు నూతన డిజైన్లు అభివృద్ధి చేయబడ్డాయి. మహాకుంభమేళా సమయంలో జనసమూహ నిర్వహణలో ర్యాంప్‌లతో కూడిన ఈ విస్తృత ఎఫ్.ఓ.బిలు చాలా ప్రయోజనకరంగాఉన్నాయి. ఈ కొత్త ప్రామాణిక వెడల్పు గలిగిన ఎఫ్.ఓ.బిలు అన్ని స్టేషన్లలో ఏర్పాటు చేయబడతాయి.

4. కెమెరాలు :

? మహాకుంభమేళా సమయంలో జనసమూహాన్ని నియంత్రించడంలో కెమెరాలు పెద్ద ఎత్తున సహాయపడ్డాయి . అన్ని స్టేషన్లు మరియు పరిసర ప్రాంతాలలో నిశితంగా పర్యవేక్షించడానికి పెద్ద సంఖ్యలో కెమెరాలు ఏర్పాటు చేయబడతాయి.

5. వార్ రూమ్‌లు :

? పెద్ద స్టేషన్లలో వార్ రూమ్‌లను అభివృద్ధి చేస్తారు. రద్దీ పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు వార్ రూమ్‌లో పని చేస్తారు.

6. ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలు :

? జనం రద్దీ ఎక్కువగా ఉండే అన్ని స్టేషన్లలో వాకీ-టాకీలు, అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌లు, కాలింగ్ సిస్టమ్‌లు వంటి తాజా డిజైన్ డిజిటల్ కమ్యూనికేషన్ పరికరాలు ఏర్పాటు చేయబడతాయి.

7. కొత్త డిజైన్తో గుర్తింపు కార్డులు:

? మొత్తం సిబ్బందికి మరియు సేవా చేసే వ్యక్తులకు మాత్రమే నూతన డిజైన్తో గుర్తింపు కార్డులు జా రిచేయ బడుతాయి , తద్వారా అధికారం ఉన్న వ్యక్తులు మాత్రమే స్టేషన్‌లోకి ప్రవేశించగలరు.

8. సిబ్బందికి కొత్త డిజైన్ యూనిఫాం :

? సంక్షోభ సమయంలో సిబ్బందిని సులభంగా గుర్తించగలిగేలా అందరు సిబ్బందికి కొత్త డిజైన్ యూనిఫాంలు ఇవ్వబడతాయి.

9. స్టేషన్ డైరెక్టర్ పోస్టుల అప్‌గ్రేడ్ :

? అన్ని ప్రధాన స్టేషన్లలో సీనియర్ అధికారి స్టేషన్ డైరెక్టర్‌గా ఉంటారు. మిగతా అన్ని విభాగాలు స్టేషన్ డైరెక్టర్‌కు నివేదిస్తాయి.

? స్టేషన్ డైరెక్టర్ ఆర్థిక సాధికారతతో తద్వారా స్టేషన్‌ను మెరుగుపరచడానికి అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకోనే అవకాశం కల్పించబడుతున్నది .

10. సామర్థ్యానికి తగ్గట్టుగా టిక్కెట్ల అమ్మకం :

? స్టేషన్ సామర్థ్యం మరియు అందుబాటులో ఉన్న రైళ్ల ప్రకారం జనరల్ టిక్కెట్ల అమ్మకాలను నియంత్రించే అధికారం స్టేషన్ డైరెక్టర్‌కు ఉంటుంది.

# హైదరాబాద్‌లో మార్చి 8న 'ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0

మత్స్య, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధీనంలో పని చేస్తున్న మత్స్య విభాగం మార్చి 8న తెలంగాణలోని హైదరాబాద్‌లో ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధకం, పాడి శాఖ మంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్, సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ బఘేల్, పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ జార్జ్ కురియన్ పాల్గొంటారు. ఇంకా ప్రభుత్వ అధికారులు, మత్స్య పరిశ్రమ రంగంలోని అంకుర సంస్థలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. మత్స్య రంగంలో నవకల్పనను గురించి చర్చించి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఈ విషయాలపై ఆసక్తి ఉన్న వర్గాల వారందరినీ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0 ఒక చోటుకు తీసుకురానుంది. ఈ సందర్భంగా చేపలు, రొయ్యల పెంపకం రంగంలో అంకుర సంస్థలకు, ఈ-కామర్స్ అవకాశాలపైన కూడా చర్చలు నిర్వహిస్తారు. చేపలు పట్టే వృత్తికి సంబంధించిన సేవలు, వనరులను డిజిటల్ మాధ్యమం ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చి సువ్యవస్థీకృతం చేసే ప్రధానోద్దేశంతో రూపొందించిన నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం (ఎన్ఎఫ్‌డీపీ) మొబైల్ యాప్‌ను ఈ కాన్‌క్లేవ్‌లో ఆవిష్కరించనున్నారు. అలాగే 'ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0'ను కూడా ప్రకటించనున్నారు. మత్స్య రంగంలో సాంకేతిక మార్పులను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలోపేతం చేస్తుంది. దీనికి అదనంగా, మత్స్య రంగంలో అంకుర సంస్థలకు ఔత్సాహిక పారిశ్రామికవేత్త నమూనా అనుమతుల ప్రక్రియను వివరించడం వల్ల ఈ రంగంలో ఆసక్తి ఉన్న నూతన వాణిజ్య సంస్థలను గుర్తించడంతోపాటు వాటికి అవసరమైన మద్దతును అందించడానికి మార్గాన్ని సుగమం చేయనున్నారు. ఇది మత్స్య రంగంలో అంకుర సంస్థల అనుబంధ విస్తారిత వ్యవస్థ (ఎకోసిస్టమ్)ను ఇప్పటికన్నా మరింతగా పటిష్టపరుస్తుంది. టెక్నికల్ ఫీడ్‌బ్యాక్, పరస్పరానుబంధ కార్యక్రమం భారత్‌లో మత్స్య రంగ ఎకోసిస్టమ్‌కు సంబంధించిన లోతైన చర్చలకు, అలాగే జాతీయ మత్స్య పరిశ్రమాభివృద్ధి మండలి (ఎన్ఎఫ్‌డీబీ), భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) చేపట్టిన ముఖ్య కార్యక్రమాలపైన కూడా సమగ్ర చర్చలకు ఒక వేదికను అందించనుంది. అంతేకాకుండా మత్స్య పరిశ్రమలో ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న అంకుర సంస్థలు సైతం వాటి అనుభవాన్ని ఈ కాన్‌క్లేవ్‌లో పంచుకోనున్నాయి. నేపథ్యం భారతదేశంలో చేపలు, రొయ్యల పెంపకం రంగం 3 కోట్ల మందికి జీవనోపాధిని కల్పిస్తోంది. ఈ రంగానికి సంబంధించిన అనుబంధ కార్యకలాపాల్లోనూ ఉద్యోగావకాశాలను కల్పిస్తోంది. 2015 మొదలు, ప్రభుత్వం నీలి విప్లవ పథకం, ఎఫ్ఐడీఎఫ్ (చేపలు, రొయ్యల పెంపకానికి సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి), ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై), ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన (పీఎం-ఎంకేఎస్ఎస్‌వై) తదితర కార్యక్రమాల అమలు ద్వారా సుస్థిర వృద్ధి సాధన కోసం రూ. 38,572 కోట్లను సమకూర్చింది. భారత చేపలు, రొయ్యల పెంపకం రంగం శరవేగంగా వృద్ధి చెందుతూ ఈ క్రమంలో మత్స్య పరిశ్రమకు సంబంధించిన 300కన్నా ఎక్కువ అంకుర సంస్థల ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చేసింది. దీంతో ఈ రంగంలో సామర్థ్యం, నైపుణ్యం, నవకల్పన జోరందుకుంటున్నాయి. ఈ అంకుర సంస్థలు బ్లాక్‌చైన్, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతల శక్తియుక్తులను వినియోగించుకొంటూ వాణిజ్య సరళిలో లాభసాటి కాగల పరిష్కారాలను కనుగొనే ప్రయత్నాలు చేస్తున్నాయి. వీటి ద్వారా మౌలిక సవాళ్లను పరిష్కరించడం, ఉత్పాదకతను పెంచడం, వినియోగ దశలకు మెరుగులు దిద్దాలని ఈ సంస్థలు నడుం బిగించాయి. నవకల్పననూ, మత్స్య పరిశ్రమలోని అంకుర సంస్థలకు అండదండలను అందించడానికీ మత్స్య విభాగం అనేక కార్యక్రమాలను మొదలుపెట్టింది. ఆసక్తిదారు సంస్థలు జ్ఞానాన్ని పరస్పరం ఇచ్చి పుచ్చుకొనేందుకూ, ఒక సంస్థతో మరొక సంస్థ సహకరించుకొనేందుకూ మత్స్య మంథన్ కార్యక్రమాలు ఒక వేదికగా ఉపయోగపడుతున్నాయి. సరికొత్త ధోరణులను, ఉత్తమ విధానాలను గురించి తెలుసుకోవడానికి వీలుగా చర్చలకు ఈ కార్యక్రమాలు అవకాశం కల్పిస్తున్నాయి. మత్స్య పరిశ్రమలో అంకుర సంస్థల అనుబంధ విస్తారిత వ్యవస్థను పటిష్టపరచడానికి, ఈ విభాగం ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై)లో మొదటి లైనాక్-ఎన్‌సీడీసీ ఫిషరీస్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఎల్ఐఎఫ్‌బీసీ)ని 2021లో గురుగ్రామ్‌లో ప్రారంభించారు. రూ.9 కోట్ల మొత్తం వ్యయంతో చేపలు, రొయ్యల పెంపకానికి ఉద్దేశించిన ఒక బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటరును అసోంలో గౌహతి బయోటెక్ పార్కులో ఏర్పాటు చేశారు. కనీసం 100 మత్స్య రంగ అంకుర సంస్థలు, సహకార సంఘాలు, ఎఫ్‌పీఓలు, ఎస్‌హెచ్‌జీలకు సాయం చేయడానికి మరో 3 ప్రతిష్ఠాత్మక సంస్థలు.. మేనేజ్ హైదరాబాద్, ఐసీఏఆర్-సీఐఎఫ్ఈ ముంబయి, ఐసీఏఆర్-సీఐఎఫ్‌టీ కోచి..లను ఇంక్యుబేషన్ సెంటర్లుగా మత్స్య విభాగం నోటిఫై చేసింది. మత్స్య పరిశ్రమలో అంకుర సంస్థలకు సంబంధించిన అనుబంధ విస్తారిత వ్యవస్థను బలపరచడానికి ఈ విభాగం ఆసక్తిదారుసంస్థలతో క్రమం తప్పక సంప్రదింపుల కోసం అవకాశాన్ని అందిస్తోంది. సవాళ్లను పరిష్కరిస్తూ, ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ఈ రంగంలో వృద్ధికి చోదకశక్తిగా నిలిచే సానుకూల విధాన నిర్ణయాలకు రూపకల్పన కూడా చేస్తోంది.

# జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

-స్థానిక అంబేద్కర్ విగ్రహ ముందు నిరసనలు
-రైతుల కష్టాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టే కుట్ర
-ఈనెల 13న జరిగే ధర్నాను విజయవంతం చేద్దాం
-పిలుపునిచ్చిన సంయుక్త కిషన్ మోర్చా

తాండూర్ మార్చి 7 ప్రజా జ్యోతి :



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం తాండూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తీసుకు రావలసిన కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు మద్దత్తు పలికే చట్టాలను తీసుకురావడం బాధకరంగా ఉందని విమర్శించారు. అలాగే రుణమాఫీ చట్టం చేయాలని, కౌలు రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు. కంది రైతులకు మద్దతు ధర చెల్లించేలా మార్కెట్లో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోక పోతే దేశవ్యాపితంగా రైతాంగం రెండవ దశ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 13న హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో జరుగు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేష్,మహిళా సమాఖ్య నాయకురాలు విజయలక్ష్మి పండిత్‌లు మాట్లాడుతూ రైతులను రక్షించుకోవడం అన్నం తినే మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. రైతులకు మద్దతుగా అన్ని వర్గాలకు చెందిన రైతులు ప్రజా ప్రతినిధులు మద్దత్తుగా నిలబడాలని కోరారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ప్రధాని మోడీ దుర్మార్గాన్ని ఓడించాలన్నారు. జిల్లాలో రైతాంగ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు గ్రామ గ్రామాన రైతు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. రైతులు, రైతు మహిళలు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంలో చేరాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం ప్రతినిధులు బుగ్గప్ప, విమలమ్మ, మంగమ్మ, లాలయ్య, వెంకటయ్య , లక్ష్మయ్య, సావిత్రి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి07:



మహిళా సాధికారిత దిశగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కలెక్టర్, జిల్లా మహిళా అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. నేడు జిల్లా కేంద్రాలలో జిల్లా స్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందనీ, శనివారం హైదరాబాద్ లో రాష్ట్రస్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .మహిళా దినోత్సవాన్ని పండగ వాతావరణంలో చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ మహిళకు వ్యక్తిగత, కుటుంబ జీవితం ఉంటుందని,ఉద్యోగ పరంగా చాలామంది మహిళలు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. ఒక మహిళకు మరో మహిళే సపోర్ట్ చేయాలన్నారు. మహిళలంతా చైతన్యమై ఏదైనా అవసరం కలిగిన మహిళకు సాయం అందించాలన్నారు. మహిళా దినోత్సవాన్ని కేవలం రెండు రోజులే కాకుండా నిత్యం చేసు కోవాలన్నారు. ఇతర జిల్లాల మహిళలకు మనం స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి మహిళా అధికారులు పురుషులతో సమానంగా కృషి చేయాలన్నారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు.

## అమ్మతో పోల్చే దేశం మన భారత దేశం

భారత మాత అని ఓ తల్లి పేరిట పోల్చే దేశం మనది అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి తాను రావడం ఆనందంగా ఉందని అభిప్రాయ పడ్డారు. జిల్లాలో జిల్లా పరిపాలన అధికారి( కలెక్టర్) తో పాటు ఆర్టీవో, జెడ్పీ సీ ఈ ఓ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, కలెక్టరేట్ ఏ ఓ, డీ డబ్ల్యు ఓ, ఇలా జిల్లా అధికారులందరూ మహిళలే ఉన్నారని, ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే నారాయణ పేట లో జరుగుతున్నట్లు లేదని, హైద్రాబాద్ రవీంద్రభారతిలో జరుగుతున్న అనుభూతి తనకు కలుగుతుందన్నారు. జిల్లాలోని మహిళా అధికారులు అంకిత భావంతో పనిచేస్తారని కొనియాడారు. దేశంలోని మంచినీటి నదులన్నీ మహిళల పేరుతోనే ఉన్నాయని,ఆ నదులన్నీ వెళ్లి కలిసే సముద్రం మగవాడి పేరిట ఉన్నా సముద్రంలో ఉప్పు నీరు ఉంటుందని,అది తాగడానికి రాదని తెలిపారు.ఈ దేశంలో మహిళలకి ఎంతో గౌరవం ఉందని, సాంప్రదాయ మహిళా ఎలా ఉండాలో మన దేశంలోని మహిళను ప్రపంచ దేశాలకు చూపించే స్థాయి మనదే అన్నారు. కట్టు బొట్టు నిండుతనానికి మన భరతమాత నిదర్శనం అన్నారు.ఝాన్సీ లక్ష్మీ, జిజియా బాయి,మొదటి మహిళా టీచర్ అయిన సావిత్రి బాయిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేడు దేశంలో,రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగుండి కుటుంబాలు నిల దొక్కుకుంటున్నాయంటే అది మహిళల వల్లే సాధ్యం అవుతోందన్నారు. స్త్రీ లేకపోతే సృష్టే లేదన్నారు .ఒక ఇంటిని చక్కగా నడిపే వ్యవస్థ ఆ ఇంటి యజమానురాలిదే అన్నారాయన. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళల పేరిటే అమలు చేస్తోందని చెప్పారు. రాజకీయంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కావాలని, రాజ్యసభ,6 చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఉండాలని కోరుకునే వాళ్లల్లో తాను ఒకడిని అన్నారు.జిల్లాలోని మహిళలందరికీ తాను ఒక సోదరుడిలా అండగా ఉంటానని భరోసా ఇస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో పాటు జిల్లా స్థాయి మహిళా అధికారులను అందరిని ఆయన శాలువాతో సన్మానించారు. అలాగే మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన జ్ఞాపికలను అందజేశారు. జిల్లా అధికారినిలకు కలెక్టర్, ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకు ముందు కార్యక్రమాన్ని ఉద్దేశించి సభాధ్యక్షురాలు డి డబ్ల్యు ఓ జయ, జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి, ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, కలెక్టరేట్ సూపరింటిండెంట్ అఖిల ప్రసన్న, డిఆర్డిఓ మొగులప్ప మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జి సి డి ఓ నర్మద, నారాయణపేట, మక్తల్, మద్దూర్ సిడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్ వాడీ టీచర్లు, వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్ ను అత్యాచారం చేసి, హత్యా యత్నం చేసిన దుండగున్ని శిక్షించాలి

- అత్యాచారానికి గురైన ఆశా వర్కర్ కు న్యాయం చేయాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో దుండగునీ దిష్టిబొమ్మ దగ్ధం



జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )

జగిత్యాల జిల్లా లో ఆషా వర్కర్ పై అత్యాచారాన్ని నిరసిస్తూ శుక్రవారం జహీరాబాద్ లో డుండగుని దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ మహిళలకు, మహిళా కార్మికులకు రోజు రోజుకు రక్షణ లేకుండా పోతోందని, అందులోనూ ఆషా వర్కర్లు రాత్రింబవళ్ళు తిరగాల్సి వస్తుందని, అక్కడ కూడా ఆ ఆషా వర్కర్ డ్యూటీ చేసి వెళుతున్నప్పుడే ఘటన జరిగిందనీ, డుండగున్ని అక్కడ పోలీసులు అరెస్టు చేసి శిక్షించకుండా కలయపన చేయడం సరైంది కాదని అన్నారు. తక్షణమే దుండగున్ని శిక్షించి, ఆషా వర్కర్ ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సీఐటీయూ నాయకులూ యశోద, శ్యామల, పూజ, చంటి, కృష్ణ తదితరులున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్ష తప్పదు: ఎస్సై వెంకట్ రెడ్డి



సిర్గాపూర్ మార్చి 07(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో స్థానికి ఎస్సై వెంకట్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, ఒకవేళ ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే వాహనం సీజ్ చేసి ఆ వ్యక్తిని జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు. వాహన చోదకులు కచ్చితంగా సిరస్థం (హెల్మెంట్) ధరించి వాహనం నడపాలన్నారు. వాహనం వెంట ధృవ పత్రాలను ఖచ్చితంగా కలిగి ఉండాలన్నారు. చరవాణి (సెల్ ఫోన్) మాట్లాడు తూ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. అతి వేగంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.

# ఘనంగా ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**– ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్**



**జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండలంలోని క్రిష్ణాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా, ఇష్టంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులు కనబర్చిన ప్రతభను కొనియాడారు. ప్రధానోపాధ్యా యులు ధర్మ రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పర్చుకుని ఎదగా లన్నారు. కార్యక్రమంలో ఎచ్.యం.గా శాంసన్, ఎంఈఓ గా జెస్సిక, ఉపాధ్యా యులుగా దీపిక, అర్చన, ఎస్తర్ రాణి, వెన్నెల, సంధ్య, అరవింద్, సూరజ్ మంచి ప్రతిభ కనబర్చినారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బుర పరిచాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు స్టార్ లిన్, సురేష్, నాగమణి గ్రామ పెద్దలు, అంగన్వాడీ కార్యకర్తలు, అంబమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మల్గి మల్లన్న ఆలయానికి సీసీ రోడ్డు ప్రారంభం



**జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ మండల కేంద్రం న్యాల్కల్ గ్రామం మల్గి శివారులో గల మల్లన్న ఆలయనికి గల దారి గురించి 2022-2023 ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ ఐదు లక్షలు నిధుల నుండి మల్గి మల్లన్న ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పని ప్రారంభించిన డాక్టర్ రాజశేఖర్ శివ చారి స్వామీజీ వారితో పాటు మాజీ సర్పంచ్ మల్లన్న ఆలయ కమిటీ అధ్యక్షులు మారుతి మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి కుశాల్ పాటిల్ అర్జున్ వైద్యనాథ్ బీరప్ప తుకారం మారుతి హనుమంత్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గో ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సుగో

**జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉర్దూ మీడియం విద్యార్థులకు ప్రస్తుతం నడుస్తున్న మహిళల పై లైంగిక వేధింపులు మరియు అక్రమాల పై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు చట్టాలు మరియు సమాజంలో నడుస్తున్న అక్రమాల మరియు ఎలాంటి సమయంలో ఎలాంటి నంబర్ కి కాల్ చేయాలి ఇవన్నీ వివరాలు గో ఇండియా ఆధ్వర్యంలో అవగా నించారు. ఇందులో ముఖ్యంగా గోండియా సభ్యులు, స్కూల్ హెడ్మాస్టర్ ఉపాధ్యా యులు గ్రామ మాజీ సర్పంచ్ మరియు గ్రామస్తుల సత్వార్ లో గో ఇండియ ట్రస్ట్ సంస్థ వారు, గురువారం రోజు అనగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు ఉర్దు పాఠశాలలో సురక్షిత గ్రామంపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. గో ఇండియా సిబ్బంది మాట్లాడుతూ పిల్లలకు, తల్లితండ్రులకు అవగాహణ కలుగజేసారు. ప్రస్తుతం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, మానవ అక్రమ రవాణా, ప్రేమ ప్రలో భాలతో మిస్సింగ్ కేసులు, కిడ్నాప్ కేసులు, గంజాయి, ఇతర అలవాట్లకు లోనవ్వడం, అవయవ దోపిడి, ఫోక్స్ కేసులు, గృహహింస కేసులు, నమోదవు తున్నాయని తెలిపారు. వీటి వలన అమ్మాయిలను, మహిళల ను అక్రమ రవాణా చేసి వ్యభిచార గృహాల్లోకి అమ్మి వేస్తున్నారని, అబ్బాయిలను కర్మా గారాలు, బాల కార్మికులుగా మారుస్తున్నా రని తెలిపారు. వీటి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. ఈ ప్రమాదాలకు బయట వాళ్ళు కాకుండా తెలిసిన వారే నమ్మించి మోసం చేస్తున్నార న్నారు. కావున ప్రతీ గ్రామంలో తల్లీ, తండ్రి, బాలికలు, బాలుడు, ఏ విధంగా అవగా హన కలిగి ఉండాలనేది గుర్తించాలన్నారు .బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా లేని గ్రామాలే సురక్షిత గ్రామాల న్నారు. మై ఛాయిస్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచితంగా కామిక్ బుక్స్ అందజేశారు. ఆపత్కాలంలో 100, 1098, 181, 180041 98588 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గో ఇండియా సిబ్బంది పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు , గ్రామ మాజీ సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మహిళలపై హింసను అరికట్టాలి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పద్మ

**అలంపూర్,మార్చి 07(ప్రజా జ్యోతి) :**



దేశంలో మహిళలపై, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పద్మ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20వ శతాబ్దం ప్రారంభంలో క్రూరమైన దోపిడీ, అమానవీయ పని పరిస్థితులకు, సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకం గా తమకు ఓటు హక్కు కావాలనే డిమాండ్ తో మహిళా కార్మికులు చేసిన పోరాట ఫలితంగానే మహిళా దినోత్సవం జరుపు కుంటున్నామని తెలిపారు. కానీ నేడు పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తులు మహిళా దినోత్సవ ప్రాధాన్యాన్ని తెలియజేయకుండా సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు బాలికల పై జరుగుతున్న హింసను అరికట్టడంలో దారుణంగా విఫలమ య్యాయని విమర్శించారు. మహిళలను శ్రమదోపిడి చేస్తూ వారికి సమానత్వాన్ని నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టడంలో దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించడం లేదని విమర్శించారు. అన్ని రంగాలలో మహిళలకు సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయకుండా, లింగ వివక్ష తొలగించకుండా, మహిళా రిజ్వేషన్లను అమలు చేయకుండా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళా దినోత్సవాన్ని జరిపే అర్హత లేదన్నారు. నాటి పోరాట స్పూర్తితో మహిళలోకం విస్తృతమైన ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజాతంత్ర హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు సునీత, పుష్పవతి, రాధా, లక్ష్మి, పద్మ, సారిక, అభేదా, సరస్వతి, సునీత, సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మెగా సిటీ హైస్కూల్ లో సృష్టి కల్చరల్ ఫెస్ట్ 2024-25

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 07 (ప్రజా జ్యోతి)**



ప్రతి విద్యార్థి చదువులో తమ ప్రతిభ కనబరుస్తూనే ఇతర రంగాలపై అవగాహన పెంపొందించుకోవాలని,భవిష్యత్తులో విద్యార్థులు అనుకోని కొన్ని సవాళ్లను ఎదుర్కోవలసిన సందర్భం ఏర్పడుతుందని వచ్చే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రతి విద్యార్థి ఇప్పటి నుండే సంసిద్ధంగా ఉండాలని,ప్రతి విద్యార్థికి జీవితంలో చదువు ఎంత ముఖ్యమో జీవితంపై అవగాహన పెంపొందించుకోవడం కూడా అంతే ముఖ్యమని,జీవితంలో కష్టసుఖాలను సమానంగా భావించి విజయం కలిగినప్పుడు పొంగి పోకుండా, అపజయం కలిగినప్పుడు కృంగిపోకుండా విజయ శిఖరాలకు చేరి తోటి వారికి ఆదర్శంగా నిలవాలని, ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండు అనే తత్వాన్ని అలవర్చుకోవాలని హయత్నగర్ మండల విద్యాశాఖ అధికారి కే. శ్రీనివాసు అన్నారు. హయత్ నగర్ మెగాసిటీ హై స్కూల్లో శుక్రవారం సృష్టి కల్చరల్ ఫెస్ట్ 2024-25 అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కే.శ్రీనివాసు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డర్ వేణుగోపాల్ రెడ్డి,రిటైర్డ్ రైల్వే ఉద్యోగి పీవీ రావు,మెగాసిటీ హైస్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెగా సిటీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు నైల్ ఆర్ట్, మెహందీ, ఫుడ్ స్టాల్స్, స్కేరీ హౌస్, ఫన్ గేమ్స్, పజిల్ ట్రిక్ గేమ్స్, థీమ్ బే ఫీడ్ క్లాస్ రూమ్స్, టాటూస్ డిజైన్స్, వర్కింగ్ మోడల్స్, వర్చువల్ రియాల్టీ, ఫోటో బూత్ వంటి పలు రకాల విభిన్న కార్యక్రమాలను నిర్వహించి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు .అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ మెగాసిటీ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా విద్యార్థులకు ఇతర వాటిపై కనీస అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిం చడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపల్ సంకోజు. వాసు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.స్వాతి, హై స్కూల్ ఇన్చార్జి వెంకట నారాయణ, బైకని నరసింహ, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కి మరింత ఆదాయం చేకూరుస్తాం

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 07 (ప్రజా జ్యోతి)**

అబ్దుల్లా పూర్మెట్ మండలం బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాలకవర్గం సమావేశంలో 2025 -26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కి ఆమోదం బడ్జెట్ ప్రతిపాదనలను తీర్మానం చేసి పై అధికారులకు పంపించడం జరిగిందని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 2025 -26కి సంబంధించిన సంవత్సరానికి మార్కెట్ పాలకవర్గం హాజరై బడ్జెట్కి ఆమోదముద్ర వేసి ప్రతిపాదనలను పై అధికారులకు పంపించామని అన్నారు.గడ్డి అన్నారం మార్కెట్ ను మరింత లాభాల బాట లో ఉంచుతామని అన్నారు.రైతుని సంతోషంగా ఉంచడమే మా ధ్యేయం అన్నారు.వచ్చే మామిడి సీజన్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు.కనీస సదుపాయాలు కల్పిస్తామని.ఇప్పటికే అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రైతులకు వర్తకులకు సమన్వయము ఉండేలా చూస్తున్నామని అన్నారు. కోహెడ మార్కెట్కి సంబంధించి ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నామని, ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే పూర్తి అయ్యిందని,పాలన పరంగా అనుమతులు రాగానే ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, అంజయ్య, లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేశ్ నాయక్, మచ్చెందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం తో పాటు మార్కెట్ కమిటీ అధికారులు హర్ష,రాజ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**- చేవెళ్లలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి):**

పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలానికి చెందిన లబ్ధిదారులు 16 మందికి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 16,01856 రూపాయలు విలువగల చెక్కులను అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఉంటుందన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కొరకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, పడాల రాములు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**

కొండపాక మండలం దమ్మక్క పల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల నోడల్ అధికారి పెద్ది విఠల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, అందులో ఏర్పడే లోటు పాట్లను విద్యార్థులు అనుభవం ద్వారా అవగాహన చేసుకోగలుగుతారని, ఈ కార్యక్రమం కృత్యాధార అభ్యసనం లాంటిదని పేర్కొన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ నర్రా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. అనునిత్యం విద్యార్థి కోణం నుంచి కాకుండా ఉపాధ్యాయ కోణం నుంచి చూస్తే విద్యార్థులకు సమస్యలు అర్థమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో భయం బెరుకులాంటివి తొలగిపోతాయని, నాయకత్వ లక్షణాలు అలవాడతాయన్నారు. తోటి విద్యార్థులకు విద్యా బోధన చేయడం వల్ల స్టేజ్ ఫియర్ తగ్గుతుందని, బోధన పట్ల వారికి కూడా ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో గా వెలికట్ట నక్షత్ర, ఎంఈఓగా తోకల సందీప్, హెడ్మాస్టర్ గా సాహిత్య, ఉపాధ్యాయులుగా ప్రవర్థిని, లాస్య, శ్రీవాణి, పల్లవి, అభినవ్, ఉదయ్, భాను, పి ఈ టి గా వంశీ, సహాయకుడు గా రిషిత్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నర్రా రామచంద్రారెడ్డి, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ల పనులు ప్రారంభం

**చేర్యాల ప్రజాజ్యోతి :**

మండలం లోని పోతిరెడ్డిపల్లి గ్రామం లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల మంజూరు ఐనా సి సి రోడ్ల పనులు ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్నపల్లి చంద్రం బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# సిర్గాపూర్ శ్రీ వేద పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**సిర్గాపూర్ మార్చి 07(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వేద పాఠశాలలో శుక్రవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధన బోధించారు. డీఈవోగా తబ్రీజ్, ఆర్.జె.డిగా నివేద్ కుమార్, ఎంఈవోగా రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులుగా లయాకత్ అలీ, విద్యార్థులు ఉపాధ్యాయ బృందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.అఖిల్ మాట్లాడుతూ విద్యార్థులు నిజ జీవితంలో కూడా ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి భవిష్యత్ తరాలకు విజ్ఞానాన్ని అందించాలని కోరారు. అలాగే స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సంగప్ప, యేసుదాస్, రేష్మ బేగం, భార్గవి, మంగళ, మనోజ్ఞ, దీపిక, సుప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో అతిపెద్ద ఆభరణాల ప్రదర్శన ప్రారంభించిన పీఎంజే




**ముషీరాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**

వ్యాపారంలో కొత్త ప్రమాణాలను సృష్టించడంతో పాటు హస్త కళను ప్రోత్సహించడంలో ప్రసిద్ధి చెందిన పీఎంజే జ్యువెలర్స్ శుక్రవారం తాజ్ కృష్ణలో అతిపెద్ద వెడ్డింగ్, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించిందని జూబ్లీహిల్స్ పీఎంజే జ్యువెల్స్ ఫ్లాగ్షిప్ స్టోర్ హెడ్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తాము ప్రదర్శించే డిజైన్లు భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన హస్తకళ నైపుణ్యాలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. సాంప్రదాయ డిజైన్లు మొదలు ఆధునిక హంగుల వరకు అందుబాటులో ఉంచామన్నారు. మార్చి 7న ప్రారంభమైన ఈ మూడు రోజుల ప్రదర్శన మార్చి 9 వరకు కొనసాగుతుందన్నారు. ఈ ప్రదర్శనకు హిమాయత్నగర్ స్టోర్ మేనేజర్ చక్రపాణి, చందానగర్ స్టోర్ మేనేజర్ పాండు గౌడ్ తోపాటు నగరంలోని ప్రఖ్యాత సామాజికవేత్తలు హాజరైనట్లు చెప్పారు.

### బిమౌలిక వసతుల కల్పనతోనే నియోజకవర్గం సమగ్రాభివృద్ధి

**– బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ మార్చ్ 7(ప్రజా జ్యోతి )

126 – జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ – ఏ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనతోనే సమగ్రా భివృద్ధి సాధ్యమని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నా న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృష్ణ, షిర్డి హిల్స్‌కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు శశిధర్ ముదిరాజ్, కాలనీ వాసులు బాబు గౌడ్, విఠల్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, యాదిరెడ్డి, జి.నరసిం హులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రొ.సూర్య ధనంజయకు 'ఉమెన్ ఆఫ్ ది-25' అవార్డు ప్రధానం



ముషీరాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి) :

అమెరికా చికాగోకు చెందిన సుబేదార్ అమీర్ అలీ ఖాన్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమం లో గత 30 ఏళ్లుగా మహిళాభివృద్ధి, విద్య వ్యాప్తికి కృషి చేస్తున్న కోటీలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య సూర్య ధనంజయ్‌కు 'ఉమెన్ ఆఫ్ ది–25' అవార్డును హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిపుల్ కోర్ట్ చైర్మన్ జస్టిస్ వామన్ రావు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. సుబేదార్ అమీర్ పీస్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ ఆలీ ఖాన్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, హైకోర్టు న్యాయవాది డా.ధనంజయ్, ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొ.డా.రవితేజ విద్యావేత్తలు ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, యాస్మిన్ కౌసర్, కో–ఆర్డినేటర్లు సి.రాజేందర్ ముదిరాజ్, సృజన గౌడ్ కుమారి రేష వైష్ణవి, కుమారి తాసిల్ సభ పాల్గొని ప్రసంగించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

చేర్యాల ప్రజాజ్యోతి :



చేర్యాల మండలం రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లనిర్మాణానికి భూమి పూజ చేశారు జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజా మల్లేశం చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ pacs చైర్మన్ మెరుగు కృష్ణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగా రాకేష్ కృష్ణ అందె నాని బాబు కర్ర సంతోష్ రెడ్డి బూమాని బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందారు కనుకయ్య రంగు శివశంకర్ రంగు తిరుపతి ఆకుల రాజు మేడిచెల్మి రాకేష్ పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ప్రయోజకులు కావాలి ఎంఈఓ యాదవ రెడ్డి

చిన్నకోడూర్, మార్చి 07 (ప్రజా జ్యోతి)



విద్యార్థులు చిన్నప్పటినుండే చక్కగా చదువుకొని తమ భవిష్యత్తు నిర్మించుకుని ప్రతి ఒక్కరూ ప్రయోజకులు కావాలని మండల విద్యాధి కారి సత్తు యాదవరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థు లే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి పిల్లలకు పాఠాలు బోధించడం అభినందనీయమని అన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు చక్కటి నడవడికతో, తాము కన్న కలలను నెరవేర్చుకు నేందుకు కృషి చేయాలని సూచించారు. స్వపరి పాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ అనుభవాలను అను భూతులను వివరించారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని ఈరోజు ఈ వృత్తిని నిర్వర్తించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్వపరి పాలన దినోత్సవంలో డీఈవోగా సిహెచ్.నవనీత్, ఎంఈఓగా డి.శ్రావణ్ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడ గా పవన తనయ, ప్రధానోపాధ్యాయుడిగా ఎం.ప్రసన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు ఎం శ్రీలత, తిరుపతి రెడ్డి, కవిత, లత, రజిత, నవ్య, లావణ్య, రేణుక, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**– మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి**

మోమిన్ పేట్ మార్చి 7 (ప్రజా జ్యోతి )



మోమిన్ పేట్ పరిధిలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను ఎంఈఓ మల్లేశంతో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి భోజనం మంచి తాగు నీటి వలననే సాధ్యమని విద్యార్థులకు మంచి భోజనంతో పాటు చదువు అందించాలని సూచించారు విద్యార్థులు అధికారులు పాఠశాలలో కొన్ని సమస్యలు ఉన్నావని అధ్యక్షుల వారి దృష్టికి తెచ్చారు వెంటనే పాఠశాలలో సమస్యలు పరిష్కరించడానికి స్పీకర్ ప్రసాద్ కుమార్ సార్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలు పరిష్కరిస్తాం అన్నారు అనంతరం భోజనాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు చక్కగా విద్యార్థులకు చదువు అందించి ప్రయోజకులను చేయాలని అధికారుల ను కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేశం మోమిన్ పెట్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు సుభాష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# భారత్ లో విస్తరించనున్న జెంటియం క్యాపిటల్ సేవలు

**– ఆరోగ్య సంరక్షణ, శక్తి, రక్షణలో 5బిలియన్ డాలర్ల పెట్టుబడి**

ఖైరతాబాద్, మార్చి 7 (ప్రజాజ్యోతి) :

Gentium Capital
Right finding and right sizing business solutions

ఆరోగ్య సంరక్షణ, శక్తి , రక్షణ తయారీతో సహా కీలక రంగాలను లక్ష్యంగా చేసుకుని రాబోయే ఐదేళ్లకు 5బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికతో గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ జెంటియం క్యాపిటల్ ఎల్ఎల్‌పి తన మొదటి కార్యాలయాన్ని ప్రారంభించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లో భారతదేశం అభివృద్ధి చెందుతున్నదని, పర్యావరణ వ్యవస్థ, మధ్యతరగతిని విస్తరించడం గణనీయమైన అవకాశాలను అందిస్తోందని అందులో భాగంగా జెంటియం క్యాపిటల్ ఆరోగ్య సంరక్షణ, శక్తి , రక్షణపై దృష్టి కేంద్రీకరించి భారత్ లో విస్తరణ ప్రారంభించిందని పేర్కొన్నారు. జెంటియం క్యాపిటల్ ఆరోగ్య సంరక్షణ వ్యూహం వృద్ధి చెందుతున్న రంగాన్ని లక్ష్యంగా చేసుకుంటుందని, ఆసుపత్రులు 100బిలియన్ డాలర్లు, టెలిమెడిసిన్ 6బిలియన్ డాలర్లు, వైద్య పర్యాటకం రెట్టింపు కంటే ఎక్కువ ఉందని,తమ పోర్ట్‌ఫోలియోలో 50శాతం ఆరోగ్య సంరక్షణకు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. భారతదేశం పునరుత్పాదక ఇంధన రక్షణ రంగాలపై కూడా సంస్థ ఆసక్తిగా ఉందని పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా ప్రొడక్షన్–లింక్డ్ ప్రోత్సాహకాలు వంటి ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా నడిచే వృద్ధిని ప్రస్తావించారు.

## ఎల్లవేళలా కార్మికుల పక్షాన పోరాడుతా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) : కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు అండగా నిలుస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో కట్టెల మండిలో గత కొన్ని సంవత్సరాలుగా కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గర శ్రీకాకుళానికి చెందిన కార్మికుడు దుర్యోధన అక్కడ పని చేయడం జరుగుతుంది. కట్టెల మండిలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు గుండెపోటు రావడంతో దుర్యోధన అనే కార్మికుడు మరణించాడు. మరణించిన కార్మికుడు దుర్యోధన కుటుంబ సభ్యులకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని వాళ్ళ కుటుంబ సభ్యులు, బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన రవిసింగ్ మియాపూర్ కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గరికి వెళ్లి చనిపోయిన దుర్యోధన కుటుంబానికి ఏలాంటి ఉపాధి లేకపోవడంతో కుటుంబ సభ్యులకు ఎలాగైనా తగిన



ఆర్థిక న్యాయం జరగాలని ఆ కుటుంబానికి, మూడు లక్షల రూపాయల ను ఇప్పించాడు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**- స్త్రీ లేనిదే సమాజం ముందుకు నడవదు**

**- బాలానగర్ సీఐ నర్సింహారాజు**

బాలానగర్, మార్చి 07 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ శ్రీ శ్రీ నగర్ సీఐటీయూ భాస్కర్ రావు భవన్‌లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికుల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కి ముఖ్య వక్తగా బాలానగర్ సీఐ నర్సింహారాజు, సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల అభివృద్ధి లో మహిళా పాత్రనే కీలకం మార్పు అనేది ఎక్కడ నుండో కాదు మన ఇంటి నుండే మొదలు కావాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలోకి రావాలని అన్నారు. మన కడుపులో పుట్టిన అమ్మాయి నీ, అబ్బాయి అయినా ఇద్దరినీ ఒకే లా పెంచాలని అన్నారు. ఇద్దరికీ సమాజం యొక్క పరిస్థితి లు చెప్పుతూ ఉండాలి అని అన్నారు. లింగ వివక్షకు అవకాశం



ఇవ్వకూడదు అని అన్నారు. అనంతరం శ్రామిక మహిళలకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ అనిత, సబియా, భాష్యమ్మ, దీప్తి, జీనా మౌనిక, భాగ్యలక్ష్మి, సంతోష్ భాయ్, వినోద, జైతున్, సంగీత, అంబికా, లక్ష్మి సౌజన్య, శిరీష, జి. సుగుణ, ధర్మ రావు, స్వర్ణ, కవిత, మంజుల, సౌగభ్యమ్మ, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని వెంటనే ఏర్పాటు చేయాలి

**- దామోదర రాజనర్సింహ ను కలిసి వినతి పత్రం అందించిన శేరి సతీష్ రెడ్డి**

కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నీ వెంటనే ఏర్పాటు చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. వెంటన్టే స్పందించిన దామోదర్ రాజనర్సింహ త్వరలో కూకట్ పల్లి నియోజకవర్గంలో ఆస్పత్రి ఏర్పాటు గురించి తొందర్లోనే ప్రజలకు మంచి శుభవార్త వింటారని హామీ ఇచ్చారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ప్రజలను ప్రజల ఇబ్బందులను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం అందుకే ప్రజలు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడ గొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించి



రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారని అన్నారు. ఇదే విధంగా రాబోయే రోజుల్లో లోకల్ బాడీ ఎలక్షన్లో కూడా కచ్చితంగా అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని గంటాపదంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, మేకల మైకెల్, కోఆర్డినేటర్ తూము సంతోష్ కుమార్, దేవ సహాయం రవి, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, కేకేపి ఎస్సీ సెల్ బండిగ నరసింహ, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ రోజా దేవి రంగారావు జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజక వర్గం, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం రోజా దేవి రంగారావు జన్మదిన సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ రోజా దేవి రంగారావు కి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు 100 సంవత్సరాలు జరుపు



కోవాలని రోజా దేవిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్ర రావు, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, సూర్యనారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్పొరేటర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్-25' పదవ ఎడిషన్




ముషీరాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి) : దేశంలో ప్రభావ వంతమైన ఆవిష్కరణలను నడిపించడంలో అగ్రగామి ఐన మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎంఐఎఫ్) తన ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్నోవేషన్ ఐకాన్స్ 10వ ఎడిషన్‌ను జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించిందని మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ గవర్నింగ్ కౌన్సిల్, గౌరవ చైర్‌పర్సన్ అమిత్ చంద్ర శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వ్యాపార, సామాజిక ప్రభావ నిపుణుల నేతృత్వంలోని రెండు కఠినమైన జ్యూరీ రౌండ్ల ద్వారా ఏడుగురు మార్గదర్శక ఆవిష్కర్తలను ఎంపిక చేసి సత్కరించినట్లు తెలిపారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా క్యాంపెయిన్ ప్రారంభించిన డాబర్




ముషీరాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి) : మహిళా దినోత్సవం సందర్భంగా దేశపు అత్యంత నమ్మకమైన హెయిర్ ఆయిల్ బ్రాండ్ డాబర్ ఆమ్లా సామాజిక నిబంధనలను సవాలు చేసే మహిళల ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని గౌరవించే ఒక బలీయమైన ప్రచారాన్ని ప్రారంభించిందని డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ అంకుర్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 'ఐ యామ్ బిగ్, ఐ యామ్ బ్రేవ్, ఐ యామ్ బ్యూటిఫుల్' అనే శీర్షికతో క్యాంపెయిన్ విజయానికి తమదైన మార్గాలను ఏర్పరుచుకుని, తమ ప్రయాణాల ను శక్తితో, దయతో స్వీకరించే మహిళలకు ఒక గీతంగా పని చేస్తుందన్నారు. దశాబ్దాలుగా డాబర్ ఆమ్లా మహిళల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

పరిగి, మార్చి 07 (ప్రజాజ్యోతి): పరిగి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నస్కల్లో ఖాళీగా ఉన్న సిఆర్టి -ఇంగ్లీష్, సిఆర్టి -పిఇటి అలాగే అసిస్టెంట్ కుక్ పోస్టులకు అర్హత గల అభ్యర్థులు కేజీబీవీ నస్కల్ పాఠశాలలో సదరు అర్హతగల సర్టిఫికెట్లతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నస్కల్లో ఈ నెల 8 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోగలరని మండల విద్యాధికారి ఎం గోపాల్ శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పైన తెలిపిన పోస్టులకు రెండవసారి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ని ఆవిష్కరించిన ఉమా రామ్మోహన్ రెడ్డి



**పరిగి, మార్చి 07 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఈ నెల 9,10,11 తేదీలలో నిర్వహించే 38వ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సతీమణి ఉమారామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు గోపాలు, సురేఖ, సైదుపల్లి బాబాయ్, చిన్న నరసింహులు, కుడుముల వెంకటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన చేర్యాల సిఐ శ్రీను



**చేర్యాల ప్రజాజ్యోతి :**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను సందర్శించారు చేర్యాల సిఐ శ్రీను, చేర్యాల ఎస్ఐ నిరేష్, ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందికి సీఐ పటిష్టమైన బంధువస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 163 BNSS సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.

## ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా తరగతులు



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**

విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి యోగ ఎంతో సహాయ పడుతుందని కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి విఠల్ నాయక్ తెలిపారు. కొండపాక మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఇషా ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం యోగా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల చేసే పనులపై శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతాయని, శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందని తెలిపారు. ప్రతిరోజు యోగాభ్యాసాన్ని అందించడం వల్ల విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. యోగా ద్వారా విద్యార్థులు శారీరక దృఢత్వం, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్పష్టత, ఆత్మవిశ్వాసం వంటి ప్రయోజనాలను పొందగలు గుతారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులకు ఉచితంగా అందిం చేందుకు ముందుకు వచ్చిన ఇషా ఫౌండేషన్ వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క మహిళకు హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

- మహిళలు కృషి, పట్టుదల, ప్రతిభతో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చు
- శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం



**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**

అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో తమ ప్రతిభను నిరూపించాలని శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం అన్నారు.శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్, శ్రీరంగం గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, న్యాయవాది అయిన నేను, అద్భుతమైన మహిళల కు ఒక సందేశం తెలియజేయాలనుకుంటున్నాను. వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే. ప్రతి మహిళా ముందుకు వచ్చి, తన ప్రతిభను ప్రదర్శించి, తన అభిరుచులు, సిద్ధాంతాలు, నైపుణ్యాల్లో తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి. ఇది మీరు అభివృద్ధి చెందాల్సిన సమయం, అంతేకాదు మహిళలు ధైర్యంగా, బలంగా ఉండి ఒకరినొకరు ప్రోత్సహిస్తూ, మద్దతుగా నిలవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మన మందరం పరస్పరం ఉత్తేజాన్ని పొందుతూ, కలిసికట్టుగా ఎదగాలని మనసారా కోరుకుంటూ సమస్త మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

# వ్యవసాయోత్పత్తుల రవాణాకు మెరుగైన చర్యలు రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

- రైతు వేదిక వద్ద రైతులతో ముఖాముఖి
- సాగులో పలు సమస్యలను దృష్టికి తెచ్చిన రైతులు
- సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం



**యాచారం, మార్చి 07 (ప్రజాజ్యోతి):**

వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు మెరుగైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉద్యాన మార్కెటింగ్ శాఖ సమన్వయంతో ఉద్యాన పంటల సాగు పైలెట్ ప్రాజెక్టు ద్వారా చౌదర్పల్లి, గడ్డ మల్లయ్యగూడ, మొండిగౌరెల్లి కూరగాయల సాగు చేసే రైతులతో శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ముఖాముఖి నిర్వహించారు. ముఖాముఖిలో ముఖ్య అతిథులుగా కోదండరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.ముఖాముఖిలో పలువురు రైతులు కూరగాయలు, ఆకుకూరల సాగులో సమస్యలను తెలిపారు. సాగులో యాంత్రీకరణ విధానంలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. కోతుల బెడద ఎక్కువైందని, కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్కు తీసుకెళ్లేలా ప్రత్యేకంగా రవాణా సౌకర్యం కల్పించాలని దృష్టికి తెచ్చారు. నూతన వంగడాలు, నారు, విత్తనాల లభ్యత, డ్రిప్, స్ప్రింక్లర్ సబ్సిడీలు, ఇంకా కూరగాయలు నిలువ ఉంచడానికి కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు గోదాములు అందుబాటులోకి తేవాలని కోరారు. అనంతరం కోదండ రెడ్డి మాట్లాడారు. పైలట్ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు మూడు గ్రామాలను ఆదర్శంగా తీసుకుని గ్రామాల్లో సమస్యలను గుర్తించి వ్యవసాయ కమిషన్ ద్వారా పైలెట్ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేసేలా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముఖాముఖిలో వచ్చిన సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని అన్నారు. రైతు వేదిక ఆవరణలో ఏర్పాటుచేసిన వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ, ప్రదర్శనలను కోదండ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో మెంబర్లు రాములు నాయక్, సునీల్ కుమార్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఇతరులతో పాటు మెంబర్ సెక్రటరీ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత సహాయ వ్యవసాయ సంచాలకులు హరిప్రసాద్, మండల వ్యవసాయ అధికారిరఘునాథ్, వ్యవసాయ విస్తారనాధికారులు రైతులు పాల్గొన్నారు.

# మహిళలు అప్రమత్తంగా ఉంటూ ముందుకెళ్లాలి

- తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణారెడ్డి




**ముషీరాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**

ప్రతి మహిళ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ అడుగు ముందుకు వేయాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యం లో మాసబ్ ట్యాంక్ లోని హైయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం లో సమావేశహాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిం చారు. తెలంగాణ ఇంటెలెక్చువల్స్ ఫోరం వారు అందిస్తున్న ఈ ఏడాది 'మహిళా రత్న పురస్కార్-25'ను తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీతల్ చౌహాన్‌తో పాటు ప్రొ.వి.బాలకృష్ణ రెడ్డిలను అతిథులు సన్మానించి సర్టిఫికెట్‌తో పాటు కిరీటంను బహుక రించి అవార్డును ప్రధానం చేశారు. ప్రముఖ యోగ ట్రైనర్, అడ్వకేట్, జాయ్ ఆఫ్ యోగ డైరెక్టర్, సంస్థ ట్రెజరర్ యువి. నాగలక్ష్మి ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రవితేజ, ఓయూ జియోగ్రఫీ అసిస్టెంట్ ప్రొ.డా. అక్తర్ అలీ, సంస్థ కోఆర్డినేటర్లు సి.రాజేందర్ ముదిరాజ్, కుమారి సృజన గౌడ్, రేసు వైష్ణవి, యాసిన్ సభ పాల్గొని ప్రసంగించారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి07:**

నారాయణపేట జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులతో యూడీ ఐ డీ, ఇందిరమ్మ ఇళ్లు, ఎల్ ఆర్ ఎస్, డి ఎస్ ఆర్, వీసీ పీసీ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలోని రెడ్, ఎల్లో యాబిటేషన్స్ లలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం పరంగా మెరుగైన సేవలను అందించాలన్నారు. జిల్లాలోని మాగనూర్, ఉజ్జెల్లి,కొల్పూర్, అడవి సత్యవార్, ఐనాపూర్, తంగిడి, కుసుమూర్తి గ్రామాల్లో తాగునీటి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని ఆయా గ్రామాల కార్యదర్శులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల అధికారులు సైతం రోజూ గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యూడీఐడి పోర్టల్ పై గ్రామ సభలలో అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, కాల్ సెంటర్ల నుంచి దరఖాస్తు దారులందరికి ఫోన్ చేసి ఫీజు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. రోజూ వారీగా



ఎల్ ఆర్ ఎస్ ఫీజు లక్షాన్ని నిర్దేశించుకుని టార్గెట్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని సింగారం,మరికల్, ఊట్కూరు లో పెద్ద సంఖ్యలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులున్నాయని ఆయా గ్రామాల కార్యదర్శులతో పాటు ఎంపీడీఓ లు టార్గెట్ ప్రకారం ఫీజు వసూలు చేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ ఫీజు వసూళు ఆశాజనకంగా ఉన్నాయని, కానీ గ్రామీణ ప్రాంతాలలో సరిగ్గా లేవని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లోనూ వేగం పెంచాలని సూచించారు. కాగా అంతకు ముందు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ యూడీ ఐ డి, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్, డీ ఎస్ ఆర్, వీసీ పీసీ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశాల పై ఎంపీడీఓలు,ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘం గా చర్చించి, అంశాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను గడువులో చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, జెడ్పి డిప్యూటీ సీఈవో జ్యోతి, డీ డబ్ల్యూ ఓ జయ పాల్గొన్నారు.

# మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**- మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి**
**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్**

**చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి):**

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రమాదేవి కార్యదర్శి గౌండ్ల కావ్యకృష్ణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళా స్వయం




శక్తిగా అభివృద్ధి చెందాలని విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో మహిళలు మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మోడీ నాయకత్వంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని వారి అభ్యున్నతి కోసం చేయూతను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మ, ఇందిర వివిధ ప్రాంతాల మహిళలు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో మహిళల పాత్ర గొప్పది జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీ చంద్ర

**సంగారెడ్డి, మార్చ్ 7, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**




జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర అధ్యక్షతన, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమము ను జిల్లా కోర్టు సంగారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీ చంద్ర మట్లాడుతు అన్ని రంగాలలో మహిళల పాత్ర గొప్పది. జిల్లా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మహిళా దినోత్సవంనేడు అన్ని రంగాలలో మహిళలు పురుషులతో సమానంగా గౌరవం పొందుతున్నారు. సమాజంలో లైంగిక దాడులు, హత్యాచారాలు, లైంగిక దోపిడీ, వరకట్నం వంటి సమస్యలను వెంటాడుతుంటాయి. వీటిని పరిష్కరించేందుకు మహిళలకు రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. మహిళలు సోషల్ మీడియాకు తగినంత దూరంగా ఉండాలి. కొత్త పరిచయాలతో అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన కల్పిస్తున్నాము. మహిళలకు ఎటువంటి న్యాయం కావాలన్నా కోర్టులో ఉచితంగా న్యాయం పొందవచ్చును మహిళలు ధైర్యంతో ముందుకు వెళ్లాలి. మహిళలకు అన్ని రంగాలు అద్భుత అవకాశాలు కల్పిస్తున్నాయి.వీటిని సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమము జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. భవానీ చంద్ర , మొదటి అదనపు - సెషన్స్ జడ్జి కె. జయంతి , మూడవ అదనపు - సెషన్స్ జడ్జి జి. సునీత రవీంద్ర రెడ్డి , రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి డా .పి.పి.కృష్ణార్జున్ , సెక్రటరీ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీ.బి.రమేష్ మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం

**- విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ జిల్లా కలెక్టర్గా ఇమ్రాన**



**ప్రజా జ్యోతి రేగోడ్**

రేగోడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఐదో తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా తరగతి గదిలో పాఠాలను బోధిస్తూ ఉత్సాహంగా గడిపారు. ఈ బోధన కార్యక్రమంలో జిల్లా కలెక్టరుగా ఇమ్రాన, జాయింట్ కలెక్టర్లు అల్తామష్, జ్ఞానేశ్వర్, డీఈఓ బస్వవ చైతన్య, ఎంఈఓ విక్రమ్, కాంప్లెక్స్ హెచ్ఎం అశ్విని స్కూల్ హెచ్ ఎం. శివ తేజ పిఈటి కృపకర్, ఉపాద్యాయులుగా అభినయ్, గౌతమ్, నిఖిల్, ఫైజ్, అయాన్ ఖురేషీ, సాకేత్, నక్షత్ర, తేజస్విని ఆఫసన, దివ్య, గ్రిసి, రిశిక, అశ్విని పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ప్రజాజ్యోతి / అమీర్ పేట్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ మహిళా సిబ్బందిని ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఒ సైదులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఏదైనా సాధ్యమే!

**- శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం!**




**నందిగామ, మార్చ్ 07 (ప్రజాజ్యోతి):**

మహిళలకు ఏదైనా సాధ్యమేననికేశంపేట మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ మహిళా నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఇట్టి కార్య క్రమంలో విశాల మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమని, వారు గృహిణి నుంచి అంతరిక్షంలో వ్యోమగామి వరకు ఏ బాధ్యతను అయినా విజయవంతంగా నిర్వహించగల సత్తా వారి దగ్గర ఉన్నదని, వారు తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ లేదని అందరూ మహిళలు గుర్తించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి గారు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో కృష్ణయ్య



చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కాలేజ్ పరీక్ష కేంద్రాలను చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా చర్యలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్‌లకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

## గనుల భద్రత డైరెక్టొరేట్ (సౌత్ సెంట్రల్ జోన్) ఆధ్వర్యంలో సిలికోసిస్ నిర్ధారణ కోసం వైద్య శిబిరం




కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖకు చెందిన గనుల భద్రత డైరెక్టొరేట్ జనరల్ సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ పరిధిలో ఉన్న వ్యవస్థీకృతం కాని చిన్న చిన్న గనుల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం ముందస్తుగా సిలికోసిస్ ను గుర్తించడానికి సనత్ నగర్ లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో మార్చి 5 నుంచి 7 వరకు సిలికోసిస్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 155 మంది కార్మికులకు పరీక్షలు నిర్వహించారు.రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన కార్మికులు ఈ సిలికోసిస్ నిర్ధారణ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈఎస్ఐకి చెందిన శ్వాసకోశ వ్యాధుల విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కె.సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (రేడియోలజీ) డాక్టర్ జె. సునీత్, ఎస్సీసీఎల్ కు చెందిన డాక్టర్ పి. రమేశ్ బాబు కార్మికులకు సిలికోసిస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈఎస్ఐ (కమ్యూనిటీ మెడిసిన్) ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ టి.దేవీదాస్, గనుల భద్రత డైరెక్టొరేట్ జనరల్ సమన్వయంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద రహిత, ప్రమాద రహిత పరిస్థితుల కల్పన, కార్మికుల సంక్షేమం డీజీఎంఎస్ లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు కృషి చేద్దాం.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి జిల్లా జడ్జి బి.రాజేష్ బాబు



నాగర్ కర్నూల్ (టౌన్)మార్చి 07 ప్రజా జ్యోతి

మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి రాజేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగ డి.రాజేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులకు సమానంగా అన్నిరంగాలలో రాణిస్తున్నారని, పురుషులకు సమానంగా మహిళలు ప్రతి రంగంలో ఎన్నో ఉన్నత పదవుల్లో ఉన్నారని ప్రతి పురుషుడి విజయం మనక స్త్రీ కృషి తప్పనిసరిగా ఉంటుందని, పూర్వపు రోజుల్లో స్త్రీలు ఇంటికే పరిమితం అయ్యే వారిని కానీ ఈ రోజుల్లో స్త్రీలు ఇంటి నుండి ధైర్యంగా బయటకు వచ్చి అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. మహిళలు చదువులోనే కాకుండా రాజకీయా లు, వ్యాపారం, మరియు ఇతర రంగాలలో మగవారికి ధీటు గా రాణిస్తున్నారన్నారు.అనంతరం డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి.సబిత మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలని, స్త్రీ లకు కుటుంబ సభ్యులు సహకారం అందించాలని అన్నారు. స్త్రీలకు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల హక్కులు కల్పించడం జరిగిం దని, స్త్రీలు నిర్భయంగా వారికి నచ్చిన రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మహిళా ఉద్యోగులను శాలువాలు, మొమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనిధి, జూనియర్ బార్ అధ్యక్షుడు రాధాకృష్ణ, సెక్రటరీ పర్వత్ రెడ్డి, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






- అమ్మాయిల చదివు ఇంటికి వెలుగు
- మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం చదువు
- సమాజంలో మహిళలకు సమాన అవకాశాల కల్పనకు కృషి
- విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి

సంగారెడ్డి , మార్చి 7 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభిం చారు .అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు.సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించ డమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి , రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం అమ్మాయి లు చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ, గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా పెంచాలన్నారు బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొందించాలన్నారు. మగ పిల్లల కు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి ప్రభుత్వ , ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం చాలా అవసరం అన్నారు. పనిచేస్తున్నప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మహిళలకు పోషకాహారం అందిస్తుంది అన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు బాలికలకు సరైన పోషకాహారం అందిం చాల్సిన అవసరం ఉందన్నారు పోషకాహార లోపం కారణంగా మహిళలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం వారికి సరైన పోషకాహారం అందించేలా అంగన్వాడి కేంద్రాల ద్వారా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు .మహిళా సాధికారత కోసం సమాజం ,ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే మహిళల అభివృద్ధి

**– ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్**



**రాయపోల్ మార్చి 7 ప్రజా జ్యోతి**

ఆడపిల్ల పుట్టినప్పటి నుండి అనేక అవమానాలకు, దాడులకు, అత్యాచారాలకు గురవుతున్నారని మహిళలు అంటేనే బానిసలుగా చూస్తున్న ఈ దేశంలో మహిళా సాధికారత సాధిస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుందని ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియ ఓజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతినిత్యం మహిళలపై దేశవ్యాప్తంగా ఎన్నో దాడులు, అత్యాచారాలు జరుగుతు న్నాయని రోజు రోజుకి మహిళల పట్ల హింస పెరిగిపోతుందని మహిళల కు రక్షణ కరువైందన్నారు.లింగ వివక్ష లేకుండా స్త్రీ పురుషులకు సమాన హక్కులను కల్పించి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే విదంగా చూస్తే మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా అభివృద్ధి చెందగలుగుతారు. మహిళలంటేనే చిన్న చూపు చూస్తూ కేవలం పురుషులకు సేవ చేయడానికి, ఇంటి పని, పిల్లల ఆలన పాలన చూసు కోవడానికి పరిమితం చేస్తున్నారు.భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటులో పురుషులతోపాటు సమానంగా మహిళలకు హక్కులు కల్పించాలని హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెడితే మహిళల అభివృద్ధిని, మహిళ సాధికారత జీర్ణించుకోలేక ఆ బిల్లు వీగిపోయేటట్లు అప్పటి రాజకీయ నాయకులు చేయడం బాధా కరం. హిందూకోడ్ బిల్లు గనుక చట్టంగా మారితే ఈ దేశంలో మహిళల పై ఇంత వివక్ష ఉండేది కాదు. మహిళలకు న్యాయశాఖ మంత్రిగా ఉండి ఏం న్యాయం చేయలేకపోతున్నానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయడం మహిళల పట్ల ఆయనకున్న అంకిత బావని తెలియజేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన మహిళలపై దాడులు మాత

# ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం



**రాయపోల్ మార్చి 7 ప్రజా జ్యోతి**

విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారని మంతూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. భాస్కర్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం మంతూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారు. కాగా ఒకరోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డీఈవో అయేషా ఎంఈఓ హర్షవర్ధన్, ప్రధానోపాధ్యాయులు సమన్విత, ఒకరోజు విధులు నిర్వహించారు. మిగత ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వృతి బాధ్యతలను తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పరీక్షల సమయంలో సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల కలలను నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. రాజు, ఎల్. కనకా రెడ్డి, వై.కనకయ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించిన నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి07( ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేటకు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహశీల్దార్ కిషన్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే దఫాలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252 లో 24 మంది రైతులు 32 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్క్కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలిపారని అన్నారు. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 6.44 కోట్ల రూపాయల చెక్కులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# ఎమ్మెల్యే చొరవతోలో వోల్టేజ్ సమస్య పరిష్కారం



**నాగర్ కర్నూల్, మార్చ్ 07 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని బొందల పల్లి తో పాటు చుట్టు పక్కల గ్రామాల రైతులలో –వోల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే నువ్వంటేజీతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు రైతులు,గ్రామస్తుల కోరిక మేరకు విద్యుత్ శాఖ నుంచి కొత్తగా ఒక కిలోమీటర్ల మేర విద్యుత్ లైను ఏర్పాటు చేయించి బొందలపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరాను గోపాల్ పేట సబ్ స్టేషన్ నుంచి నాగర్ కర్నూల్ విద్యుత్ సన్స్టేషన్ కు మార్పించి శుక్రవారం విద్యుత్ అధికారులతో కలిసి పూజల నిర్వహించి ప్రారంభించారు.

# జీతాలు ఇవ్వకుంటే బతికేదెలా...

**–మూడు నెలలుగా రాని జీతాలు..**

**–రోడెక్కిన పారిశుద్ధ కార్మికులు..**



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 7.**

మాసాయిపేట్ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ ఎదుట ఆందోళన చేపట్టారు .ఈ సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సిబ్బందికి వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ చాలిచాలని జీతంతో పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికిప్రభుత్వం మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించాలని, లేదంటే ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం సిబ్బంది గ్రామంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. వేతనాలు సకాలంలో రాని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు సేవలు కారణంగానే గ్రామాలు సుందరంగా ఉన్నాయన్నారు. అలాంటి కార్మికులకు ప్రభుత్వం సకాలంలో వేతనాలు అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు..

# స్వర్గీయ లింగోజి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం

**– ఉత్తమ సేవలందించిన మహిళలను ఘనంగా సన్మానించిన డాక్టర్ సుబ్రహ్మణ్యం**

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 07:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ విశ్వనాథ సుబ్రహ్మణ్యం జోన్ లయన్స్ క్లబ్ బాలనగర్ ఎలైట్ చైర్పర్సన్ 320 బి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం,అదేవిధంగా స్వర్గీయ వి,లింగోజి జ్ఞాపకార్థం శుక్రవారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని స్వర్గీయ లింగోజి కుమారులు అయిన డాక్టర్ సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యుల సహకారంతో గ్రామాలలో వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను డాక్టర్ సుబ్రహ్మణ్యం ఘనంగా సన్మానించి, మెమొంటోలు, బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సేవా,స్నేహం,అనే సంకల్పం లయన్స్ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.మహిళలకు ఎల్లప్పుడూ ప్రాముఖ్యతను ఇస్తుందని, మునుముందు గ్రామ పరిసరాల ప్రజలకు అవసరమయ్యే క్యాంపులు నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఈ




కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ మహేందర్ రెడ్డి, ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ సాయి సౌమ్య, సుప్ప, డాక్టర్ లక్ష్మి,కృషి విజ్ఞాన సంస్థ వ్యవస్థాపకులు లక్ష్మీకాంత రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నర్మద, గ్రామ ప్రముఖులు సత్య నారాయణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు ఆర్థిక సహాయం అందజేత మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 07:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో ప్రముఖ సంఘ సేవకులు,తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా, శుక్రవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో జరిగిన వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. వివిధ గ్రామాలలో జరిగిన వివాహాలకు ఆర్థిక సాయం కూడా మహేష్ గుప్తా అందజేశారు. మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన సాయిలు కుమార్తె హరిత వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు.అదేవిధంగా రత్నాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట పోచయ్య కూతురు వివాహానికి మహేష్ గుప్తా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అల్లీపూర్ గ్రామానికి చెందిన దాకూరి రాములు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు మహేష్ గుప్తా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. బొజ్జ తండాలో జరిగిన వివాహ వేడుకలకు హాజరైన మహేష్ గుప్తా అక్కడ కూడా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండల కేంద్రమైన శివ్వంపేట



లోని, గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో చికిత్సలు చేయించుకున్న 14 మందికి 500 చొప్పున ఆపరేషన్ల నిమిత్తం 7000 రూపాయలు అందజేశారు. వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మహేష్ గుప్తా వెంట నాయకులు,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ,గ్రామస్తులు ఉన్నారు.

# హాస్పిటల్ ఖర్చులకోసం ఆర్థిక సాయం అందజేసిన

**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా**

శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి మహేష్ తల్లిదండ్రులకు ఆక్సిడెంట్ జరిగిన విషయం స్నేహితుల ద్వారా తెలుసు కొని వారిని పరామర్శించి తనవంతుగా హాస్పటల్ ఖర్చులకు 15000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన శివ్వంపేట మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, అదేవిధంగా లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల ప్రభాకర్ ఉంటున్నటువంటి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు మొత్తం కాలిపోవడం జరిగింది,ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకుల కోసం 5000/- రూపాయలు ,గ్యాస్ సిలిండర్ ఇవ్వడమే కాకుండా లింగోజిగూడ గ్రామంలో మొదటగా వారికి డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి,మండల నాయకులు వరాల గణేష్, యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,గ్రామ



సీనియర్ నాయకులు బేస్త కిష్టయ్య, బొమ్మిడాల ప్రభు,కిష్టయ్య,బెస్తా భద్రయ్య,సంద్ర లక్ష్మయ్య, గుర్రాల బాలేష్, బండారి శ్రీనివాస్, బండారి ముత్యాలు,షేక్ అలీ, రాజు ,అంజి, సద్దాం శీను, బాసంపల్లి నరసింహులు,పెద్దపులి సతీష్, గొల్ల స్వామి, దినేష్ రెడ్డి, తలారి హనుమంత, పిల్లి సుధాకర్, గుబేగారి రవి,పిల్లి నరేష్, నర్సింలు ,ముస్కురి కన్నయ్య, అరుణ్, చింత శ్రీకాంత్, భవీన్ రెడ్డి, పిల్లి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నాసా కాంటెస్ట్ లో ద్వితీయ బహుమతి సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, మార్చ్ 07 ప్రజా జ్యోతి

రాష్ట్రస్థాయి నాసా కాంటెస్ట్ లో ద్వితీయ బహుమతి సాధించిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను శుక్రవారం శ్రీ చైతన్య పాఠశాలలో మెడల్స్ తో పాటు ధ్రువ పత్రాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజీవ్ ప్రియదర్శన్, ఏజీఎం భాస్కర్ రెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ గోపి,అకాడమిక్ డీన్ చంద్రశేఖర్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



## ఘనంగా సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్ మనమరాలు జన్మదిన వేడుకలు

**-రామ్,శరణ్య,దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు**




శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 07:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ఇసుగారి మల్లేష్, సోదరుడు యాదగిరి, పద్మావతి దంపతుల మనమరాలు, శ్రేయన్వి, మొదటి పుట్టినరోజు జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో శుక్రవారం నాడు అత్యంత ఘనంగా జరిగాయి. సంగారెడ్డి పట్టణానికి చెందిన మున్నూరు రామ్, శరణ్య, దంపతుల కుమార్తె మున్నూరు గోపాల్, భారతి, దంపతుల మనవరాలు శ్రేయాన్వి జన్మదిన సందర్భంగా బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ శుభకార్యంతో మున్నూరు గోపాల్ స్వగృహం బంధు మిత్రులతో కళకళలాడింది. మొదటి పుట్టినరోజు జరుపుకున్న శ్రీయాన్వి, ని ఆశీర్వదించిన అతిథులు, వచ్చిన వారందరూ మున్నూరు గోపాల్, భారతి,దంపతులకు రామ్,శరణ్య, దంపతులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## సాగు నీటి సరఫరా పై వ్యవసాయ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ (ప్రజాజ్యోతి )07 మార్చి-2025

సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు .శుక్రవారం నాడు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, తో కలిసి మండల వ్యవసాయ అధికారులు మరియు వ్యాసాయ శాస్త్రవేతలతో సాగునీటి వినియోగంపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్షించారు. వరి పంటకు అందుతున్న సాగు నీటి వినియోగ పరిస్థితిని, రిజర్వాయర్ల లోని నీటిమట్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కలిపించా లన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ సంబంధిత మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి




నాగర్ కర్నూల్, మార్చి 07 ప్రజా జ్యోతి

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో JSR ఫౌండేషన్ (సతీష్ రెడ్డి గగ్గలపల్లి) ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ఎగ్జామ్ ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులు ప్రభుత్వం మందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని, చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, వైస్ ఎంపీపీ నిర్మల జానకి రాములు, జె ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సతీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కావలి శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి

-ఏయంఓ దుంకుడు శ్రీనివాస్



జడ్చర్ల : మార్చి 7 (ప్రజా జ్యోతి)

విద్యార్థులు తమ పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జడ్చర్ల మండలం లోని ఉదండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన 'స్వయం పరిపాలనా దినోత్సవానికి' ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, వివిధ ప్రతిభాపాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా స్వీయ క్రమశిక్షణ అలవడుతుందనీ, సంపూర్ణ మూర్తిమత్వ వికాసం చెందగలుగుతారనీ అన్నారు. స్వయం పరిపాలనా దినోత్సవంలో డీఈఓ గా భానుప్రసాద్, ఎంఈఓ గా హరీష్, కాంప్లెక్స్ హెచ్చెమ్‌గా భానుతేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రమ్య, వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా విద్యార్థులు చాలా చక్కని ప్రదర్శన కనబరచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీయంఓ బాలుయాదవ్, జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుధాకర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు పుష్ప, ఉపాధ్యాయులు సురేంద్రనాథ్, పాండునాయక్, రాందాస్, రామేశ్వరి, రమాదేవి, హిమబిందు, ప్రియదర్శిని, అర్చన, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవీర యోగ శిక్షణ శిబిరం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

హుస్నాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని ధర్మ వీర యోగా శిక్షణ శిబిరం శిక్షకురాలు అయిలేని అనిత ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్నారు. మహిళలు రాజకీయాలలో, ఉద్యోగాలలోని ముందుండి సమాజంలో మన గౌరవం కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. మహిళా సాధికారికని వినియోగించుకోవాలన్నారు. ప్రతి కార్యక్రమంలో మహిళలు ముందు ఉన్నప్పుడు మన గ్రామం, మన కుటుంబం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అయిలేని అనిత, మాజీ కౌన్సిలర్లు వాల సుప్రజ, బోజు రమాదేవి, గడిపే పూజ, గట్టు ఉమాదేవి, ప్లాస్టిక్ రహిత మహిళా దినోత్సవంగా తీర్చిదిద్ది,



ఆటల పోటీలు నిర్వహించి, యోగా సాధకులకు బహుమతులు అందజేశారు. మహిళా దినోత్సవం కేకును పకృతి సిద్ధంగా లభించే పుచ్చ పండును కోసి మహిళ దినోత్సవ సంబరాలను ముందస్తుగా జరుపుకున్నారు. అదేవిధంగా మిఠాయిలు పంపిణీ చేసి మహిళలను ఘనంగా సన్మానించారు.

## అప్పయ పల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

రాయపోల్ మార్చి 7 ప్రజా జ్యోతి

విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారని అప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారు. కాగా ఒకరోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడం తో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవో సహస్ర, ఎంఈఓ సాకేత్, ప్రధానోపాధ్యాయులు పవన్ ఒకరోజు విధులు నిర్వహించారు. మిగత ఐదవ తరగతి విద్యార్థులు మైథిలి, స్వామి, సందీప్ ఉపాధ్యాయులుగా వృతి బాధ్యతలను తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించారు.




విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పరీక్షల సమయంలో సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల కలలను నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగపూర్ కాంప్లెక్స్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

జడ్చర్ల : మార్చి 7 (ప్రజా జ్యోతి)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాపూర్ కాంప్లెక్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను కాంప్లెక్స్ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. సన్మానం పొందిన ఉపాధ్యాయినిలు బి వి. జ్యోతి, షర్మిల, కవిత, వసుందర, అమూల్య, పూర్ణ, అరుణ భాయి, చంద్ర రేఖ, ఎన్ ఎస్ కవిత,మధుమిత, రాధ, చిన్నమ్మ, వెంకటేశ్వరి లను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ అనంతప్ప మాట్లాడుతూ మహిళల సమాన హక్కులు, సాధికారత, విద్యా రంగంలో వారి పాత్ర గురించి ప్రస్తావించారు. ఉపాధ్యాయ వృత్తిలో మహిళల బాధ్యతలు, సేవా దృక్పథాన్ని గుర్తిస్తూ, సమాజ నిర్మాణంలో విద్యాభివృద్ధిలో వారి సహకారం అభినందనీయమని తెలిపారు. మహిళా



ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యారంగంతో పాటు అన్ని రంగాలలో మహిళలు విజయం సాధించినప్పుడే మహిళాభివృద్ధి మహిళా సాధికారత సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్ల స్వామి శ్రీనివాసులు విష్ణువర్ధన్ రెడ్డి తిరుపతి రెడ్డి మధుసూదన్ రెడ్డి కిరణ్ కాంప్లెక్స్ పరిధి లోని ఉపాధ్యాయులు కృష్ణ గౌడ్ యాదయ్య పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ దాస్

నాగర్ కర్నూల్, మార్చి 07 ప్రజా జ్యోతి

క్షయ వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్. వెంకట దాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు క్షయ వ్యాధి పై ప్రత్యేకంగా కార్యక్రమాన్ని డాక్టర్.వెంకట దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ టీబీ ముక్తు భారత్ ప్రత్యేక వందరోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ వర్గాల ప్రజలను,కార్మికులకు ఇతర ఉద్యోగ సిబ్బందికి ప్రత్యేకంగా టీబీ పరీక్షలు వివిధ నిర్వహించి టి బి నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాల్లో 56 మంది




కార్మికులకు ఛాతి ఎక్సేలు తీసి పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి పై అవగాహన కల్పించి నిత్యం తీసుకునే ఆహారంలో ఉండవలసిన ఆహార పదార్థాల పై ప్రత్యేకంగా అవగాహన కల్పించినట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, కమిషనర్ సురేష్ బాబు, క్షయ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ బ్లెస్సి, వైద్యాధికారి సంతోష్ అభిరామ్, క్లస్టర్ ఆరోగ్య సిబ్బంది శ్రీనివాసులు, నరసింహ, మరియమ్మ, నర్సింగమ్మ, ఎండి. ఆరిఫ్ ఖాన్, శ్రీనివాసులు, పెబ్బేటి రాజశేఖర్, వైద్య సిబ్బంది, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు,

# అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను హత్యచేయించిన భార్య

**- కేసును చేదించిన వనపర్తి పోలీసులు**

**- మీడియా సమావేశంలో డిఎస్పీ. వెంకటేశ్వర్ రావు**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 07(ప్రజా జ్యోతి):**

అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను దారుణంగా భార్య హత్య చేయించింది.వనపర్తి జిల్లా పానగల్ మండల కేంద్రంలో ఈ నెల 1న తెల్లవారు జామున 4గంటల ప్రాంతంలో హత్యకు గురైన రహమ తుల్లా (44) హత్య కేసులో నిందితులు రహమతుల్లా భార్య పర్వీన్ బేగం, ఆమె ప్రియుడు పానగల్ మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర ,హత్యకు సహకరించిన ప్యాట కురుమూర్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హత్యకు సంబంధించిన వివరాలు వనపర్తి డిఎస్పీ.వెంకటేశ్వర్ రావు వెల్లడించారు. 12 సం..రాల క్రితం కర్నూల్ పట్టణానికి చెందిన ఎండి రహమతుల్లకు పర్వీన్ బేగంతో వివాహం జరిగింది.వారికి ఒక అబ్బాయి, ఇద్దరు ఆడ పిల్లలు సంతానం కలరు. వారికి పెండ్లి అయిన తరువాత రెండేళ్లు కర్నూల్ పట్టణంలో ఉన్నారు. వారిద్దరి మధ్య సంసారం విషయంలో గొడవలు వచ్చాయి.పదేళ్ళ క్రితం భార్య భర్తలు పిల్లలతో కలిసి ఆమె తల్లి గ్రామమైన పానగల్ కు వచ్చి సంతబజార్‌కు దగ్గరలో కిరాయి ఇంటిలో ఉంటూ జీవనం కొనసాగి స్తున్నారు.పర్వీన్ భర్త పెయింటింగ్, మటన్ కటింగ్ పని చేస్తుండ గా ఆమె సంతబజార్ నందు ఒక టైలర్ షాప్ లో టైలరింగ్ నేర్చు కుంటుంది. టైలరింగ్ షాప్ పక్కన వుండే కిరాణం షాపు నడుపుచున్న కుమ్మరి రాఘవేంద్రతో పరిచయమైంది. వారిద్దరి మధ్య అక్రమ సంబందం ఏర్పడటంతో పర్వీన్ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాఘవేంద్రను ఇంటికి పిలిచేది అదే క్రమంలో ఒక నెల తరువాత పర్వీన్, ప్రియుడు రాఘవేంద్ర ఇంటిలో ఉండగా ఆమె భర్త రహమతుల్లా వారిని చూసి పట్టుకొని వారిద్దరిని కొట్టాడు. అట్టి విషయంలో ఆమె భర్త రహమతుల్ల పానగల్ గ్రామంలో పీర్ల చావిడి నందు ఇరువురి కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి వారిని మందలించాడు.వారి అక్రమ సంబంధం మనసులో పెట్టుకొని ఆమె భర్త రహమతుల్లా తరుచూ ఆమెను చిత్రహింసలు పెడుతుండేవాడు. రాఘవేంద్రతో కూడా గొడవ పెట్టుకొనేవాడు. ఆమె భర్త బ్రతికున్నంత కాలం వారికీ ఇబ్బందులు తప్పవని భావించి, ఎలాగైనా సరే రహమతుల్లాను చంప మని లేదా ఆమెను ఎక్కడికైనా తీసుకెళ్ళమని రాఘవేంద్రతో చెప్పేది.




అక్రమ సంబందానికి భర్త అడ్డు తొలగించేందుకు ప్రియుడు రాఘవేంద్ర తనకు పరిచయమున్న కురుమూర్తితో అట్టి విషయం చెప్పాడు. దానికి కురుమూర్తి రాఘవేంద్రకు ఇవ్వవలసిన డబ్బులు మాఫీ చేస్తానని చెప్పటంతో కురుమూర్తి కూడా అందుకు ఒప్పుకున్నాడు. అందుకు ఆమె కూడా భర్త హత్యకు అంగీకరించింది. వారు అనుకున్న పథకం మార్చి 1 తెల్లవారు జామున 4:00గంటల సమయంలో రాఘవేంద్ర, కురుమూర్తి ని రహమతుల్ల ఇంటికి పంపించాడు. రహమ తుల్లాతో గొర్రెను కోసేది ఉందని చెప్పి తన వెంట తీసుకొని పానగల్ గ్రామ శివారులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర ఉన్న కేల్ఐ కాలువ దగ్గరకు తీసుకెళ్లాడు. అప్పటికే రాఘవేంద్ర తన బైకుపై అక్కడికి వచ్చి వారికీ కనిపించకుండా దాక్కున్నాడు. వెనకాల నుంచి వచ్చి రాఘవేంద్ర, రహమతుల్లా చేతిలో ఉన్న కత్తిని లాగి విసిరేశాడు. అనంతరం కిందపడేసి రహమతుల్లా అరుస్తుండగా రాఘవేంద్ర తన చేతులతో అతని నోరును మూశాడు. తన చేతులతో అతన్ని గొంతు నులిమి చంపివేశాడు. దాంతో ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని రహమ తుల్లా శవాన్ని, వెంట తెచ్చుకున్న కత్తిని పక్కనే ఉన్న కాల్వలో పడేశారు. అక్కడి నుంచి రాఘవేంద్ర కురుముర్తిలు కలిసి మోటార్ సైకిల్ పై వెళ్లిపోయారు. మృతుడి బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు హత్య కేసును చెందించారు.అనంతరం భర్తను హత్య చేయించిన భార్య పర్వీన్ బేగం, ప్రియుడు రాఘవేంద్ర, సహకరించిన కురుమూర్తిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ వెల్లడిం చారు. మీడియా సమావేశంలో వనపర్తి సిఐ. కృష్ణ, పానగల్ ఎస్ఐ. శ్రీనివాసులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ చంద్ర స్వామి సమేత.. ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, దాత వివేక్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ మార్చ్ 7( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట్ మండలంలోని అప్పాజీ పల్లి గ్రామంలో నేడు శ్రీ సీతారామచంద్రస్వామి సమేత వాల్మీకి మహర్షి ధ్వజ స్తంభన ప్రతిష్టాపన, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి శనివారం హాజరవుతున్నారని ఆలయ నిర్మాణదాత చిలుక వివేక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రతిష్టాపనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. స్వస్తిశ్రీ శు క్రుధి నామ సంవత్సరం పాల్గొన శుద్ధ నవమిలు సరియగు తేదీ 8-3-2025 నుంచి సోమవారం వరకు శ్రీ సీతారామచంద్రస్వామి మరియు ధ్వజస్తంభన ప్రతిష్టాపన అప్పాజీపల్లి యందు నూతనంగా నిర్మించిన ఆలయ దైవజ్ఞులచే నిర్ణయించబడిన శుభముహూర్తమున ప్రతిష్టాప కార్యక్రమాలు మూడు రోజులపాటు పాటు ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అప్పాజీపల్లి గ్రామ ఆలయ కమిటీ బృందం పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు ప్రతిష్టాపనకుసంబంధించి కార్యక్రమాలు ఇలా ఉన్నాయి మొదటి రోజు ఉదయం మహాగణపతి పూజ, స్వస్తి వాచనం, గోపూజ ,రక్షాబంధనం, దీక్ష వస్త్ర వితరణ, అంకురార్పణం, యాగశాల ప్రవేశం అఖండ దీపారాధన, బుద్వీకరణము, మండాపరాధన, తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం రెండో రోజు ఉదయం గణపతి పూజ గోపూజ ప్రాతకాల మంటప పూజలు, మంటప ఆవాహ దేవత, ప్రతిష్ట దేవత హొామము ధ్యానిధి, వాసము తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం వితరణ సాయంత్రం ప్రదోషకాల మండప పూజలు, మండప దేవత హొామం, పుష్ప పల వస్త్ర ఓషదద్రి, ఆదివాసము మూడో రోజు ఉదయం 10: 49 నిమిషాలకు పుష్పవి నక్షత్ర యుక్త వృషభ లగ్న శు భ పుష్కరములు సుముహూర్తము శ్రీ సీతారామచంద్రస్వామి వాల్మీకి



,లక్ష్మణ, ఆంజనేయ, గణపతి ధ్వజసంబ యంత్ర విగ్రహా ప్రతిష్టాపనలు జరుగును తధానంతరం విగ్రహా ప్రాణ ప్రతిష్టాపన కళ నెణ్యం,నేత్ర నెమలనకు, కుంభ బలి, జ్వల దర్శనం, పురహారతి, తదుపరి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం వితరణ, ఎన్నికల్లో హామీ మేరకే ఆలయ నిర్మాణం దాత చిలుక వివేక్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు దాత పది లక్షల రూపాయలు వెచ్చించి అప్పాజీపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి సమేత ఆలయంతో పాటు ధ్వజస్తంభన ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ దాత చిలుక వివేక్ రెడ్డి వివరణలో తెలిపారు, నేడు జరిగే కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అప్పాజీ గ్రామంలో పూజా కార్యక్రమాలకు రానున్నారని ఆయన తెలిపారు

# పేకాట స్థావరం పై మద్దూరు పోలీసుల దాడులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి07:**

శుక్రవారం రోజు సాయంత్రం నమ్మదగిన సమాచారం మేరకు టాస్కోర్స్, మద్దూర్ పోలీసులు సంయుక్తంగా కొత్తపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరం పై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఏడుగురి వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 45 వేల రూపాయలు,ఐదు సెల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు,పేక ముక్కలు స్వాధీనం చేసుకొని ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని మద్దూర్ ఎస్సై విజయ్ తెలిపారు. పట్టుబడిన వారి వివరాలు 1.గుట్టపల్లి పర్వత రెడ్డి 2. వింజమూరు నారాయణ రెడ్డి 3. కిషన్ నగర్ సత్తిరెడ్డి 4.నీలి శ్రీనివాస్ 5. గవినోల్ల సతీష్ కుమార్ రెడ్డి 6. మద్దూరు వెంకటరెడ్డి 7. ఎగునూరు జైపాల్ రెడ్డి.

# నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 07:**

అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో పి,ఎస్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టు గోపాల్ దీన్నే పాఠశాలలో విద్యార్థులే, ఉపాధ్యా యులుగా మారి విద్యార్థుల్లో ఉన్నటువంటి స్వయం పరిపాలనలో విద్యార్థుల యొక్క క్రమశిక్షణను గమనించిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం లో విద్యార్థులేఉపాధ్యాయులుగా మారడం చాలా సంతోషంగా ఉంది వారి యొక్క క్రమశిక్షణ చాలా మంచిగా ఉంది,అంత మాత్రమే కాకుండా ఆవిద్యార్థులు తమ యొక్క కింది తరగతి విద్యార్థులకు పాఠాలు చాలా చక్కగా బోధించడంజరిగింది అని తెలిపారు. మరియు అంత మాత్రమే కాకుండా ఈ రోజు ఎలాగైతే మీరు క్రమ శిక్షణ కలిగి పాఠాలు బోధించినారో అదే క్రమశిక్షణ కలిగి మేము చెప్పేపాఠాలు విని మంచిగాచదువుకోవాలని మంచిగా చదువుతే మీరు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉంటారని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు గోపీనాథ్, అంగన్వాడి టీచర్ మార్తమ్మ.

## మన ఆలోచన ఆధ్వర్యంలో ఘనంగా బిసి మహిళా దినోత్సవం కటకం నర్సింగరావు



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

నాగోల్‌లోని మన ఆలోచన కార్యాలయంలో బీసీ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా కటకం నరసింహారావు మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో 33% రిజర్వేషన్ పొందడం కోసం మన ఆలోచన ఆధ్వర్యంలో మహిళలని చైతన్య పరచడమే ముఖ్య ఉద్దేశం అని ఈ సందర్భంగా అన్నారు మహిళలకు ఉండే హక్కులను అందరూ గుర్తించాలని వారికిచ్చే గౌరవం వారికి ఇవ్వాలని ఈ సమాజంలో మహిళలు గౌరవించబడాలన్న వారు వివక్ష నుండి విముక్తి పొందాలన్నా చదువు ఒకటే మార్గమని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ మహిళా కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు మాట్లాడుతూ చట్టసభల లో మాకు సమాన వాటా కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాల లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొమ్ము ఉమాదేవి రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ యాదవ్ మాజీ కార్పొరేటర్ ముద్ద గోని లక్ష్మీ ప్రసన్న గౌడ్ దానోజు లలిత సుజాత నాయుడు పన్యాల మమత గౌడ్ కటకం సుప్రియ పసికంఠం హేమలత పట్నాల సావిత్రి లక్ష్మీప్రసాద్ నాంపల్లి సుజాత శ్యామల ఉపేంద్ర యాదవ్ శ్రీమతి శారద గౌడ్ రమాదేవి డాక్టర్ కాకునూరి జ్యోతి స్వరూప గడ్డం నరసింహ దొంత ఆనందం గుండ్ల ఆంజనేయులు గౌడ్ పూస నరసింహ వేముల కొండల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా మహిళలు.

**- కష్టాలను జయించి ఉన్నత స్థాయికి ఎదిగి**

**- వాక లక్ష్మీ శైలజ**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

పురుషులతో సమానంగా మహిళలు కష్టమైన కఠినమైన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం లో మహిళలు మగవాళ్ళ తో సమానంగా పని చేస్తున్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే విభాగంలో పనిచేస్తున్న టెక్నీషియన్ శ్రీమతి వాక లక్ష్మి శైలజ మగవాళ్ళతో సమానంగా రైల్వే వీల్స్ సంబంధించిన పనులు చేస్తున్నారు.వృద్ధాప్య తల్లి, జీవితకాలం మంచానికే పరిమితమైన తమ్ముడిని చూసుకుంటూ రోజూ డ్యూటీకి వెళ్తు, మరోపక్క ఉద్యోగంలో పలు సందర్భాలలో సంస్కృతిక మరియు ప్రజా అవగాహన కార్యక్రమలో పాల్గొని అధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఒకరోజు కూడా ఎక్కడ అలసట చెందకుండా అటు కుటుంబాన్ని ఇటు ఉద్యోగాన్ని చెను కుంటు అందరికి ఆదర్శంగా ఆదర్శంగా నిలుస్తున్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ మార్చి 7( ప్రజా జ్యోతి ప్రతినిధి)

అర్హులైన నిరుపేదలకు ప్రజా పాలన ప్రభుత్వంలో పార్టీల కతీతంగా న్యాయం చేకూర్చే విధంగా పాదదర్శంగా ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిమ్మాజీపేట్ మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామ ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల ను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు అని ఏ ఊరిలో చూసిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప ఏ ప్రభుత్వంలో కూడా నిరు పేదలకు ఇల్లు కట్టించలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే 5లక్షల రూపాయలతో అర్హులైన అందరికీ ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేస్తామ న్నారు ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా అధికారులు ప్రతి గ్రామంలో అర్హులైన ప్రజలకు గుర్తించి ప్రజలకు న్యాయం చేస్తావ ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ దేవమ్మ జిల్లా



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బహదూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవులు, రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగాది మల్లయ్య గౌడ్, చిలుక వివేక్ రెడ్డి, షేక్ ముబారక్, లక్ష్మీనారాయణ,శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు కాళ్ల వరుణ్ కుమార్, చిలుకా భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ నిధులు పక్కదారి వనపర్తి బీసీ వెల్ఫేర్ అధికారి.సుబ్బా రెడ్డిపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు

**- మూడు నెలల క్రితం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ వినయ్ ప్రభు, పౌర సరఫరాల సంస్థ డీఎం ఇర్ఫాన్ సైతం అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురి**

వనపర్తి ప్రతినిధి , మార్చి 7(ప్రజా జ్యోతి):

జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సుబ్బారెడ్డిని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి శుక్రవారం సస్పెండ్ చేశారు.ఆయన బీసీ వెల్ఫేర్ నిధులను పక్కదారి పట్టించారని పలు విద్యార్థి, కుల సంఘాల నేతలు ఆరోపణలు చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు.ఈ ఫిర్యాదులపై జిల్లా అదనపు కలెక్టర్ జీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కలెక్టర్ విచారణ నిర్వహించారు.అదనపు కలెక్టర్ జీ వెంకటేశ్వర్లు నివేదిక ఆధారంగా సుబ్బారెడ్డిని కలెక్టర్ సస్పెండ్ చేశారు.నిధుల దుర్వినియోగం బీసీ కార్పొరేషన్ ఖాతాలో ఉన్న నిధులను కూడా దుర్వినియోగం చేశారని, కార్యాలయ సిబ్బందితో పనులు చేయించుకున్నాడన్న ఫిర్యాదులు వచ్చాయి.2022 జూన్‌లో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిగా సుబ్బారెడ్డి వచ్చారు.అంతకు ముందు పని చేస్తున్న జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్ బదిలీ కావడం తో ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు. మూడు నెలల క్రితం జిల్లా ఎక్సైజ్ సూపరిం డెంట్ వినయ్ ప్రభు, పౌర సరఫరాల సంస్థ డీఎం ఇర్ఫాన్ సైతం అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్ కు గురయ్యారు. పని విధానం సక్రమంగా లేక పోవడం,



మరికొన్ని తప్పుడు వ్యవహారాలు జరిగాయని అప్పట్లో కొన్ని కుల సంఘాలు జిల్లా, రాష్ట్ర అధికారులకు ఫిర్యాదులు చేయడంతో వారిని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. కలెక్టరేట్‌లో అవినీతి రాజ్యమేలుతుందన్న విమర్శలు వెలు వెత్తుతు న్నాయి. ఈ క్రమంలో జిల్లా అధికారులు వరుసగా సస్పెన్షన్లకు గురవు తుండటం జిల్లా అంతటా చర్చానీయాంశమైంది.

## జన ఔషధీ మందులను ప్రోత్సహించండి ఉప వైద్యాధికారి డాక్టర్.వెంకట దాస్

**- జన ఔషదీ మందులపై అపోహలు వద్దు సూపరింటెండెంట్ డాక్టర్.రఘు**

నాగర్ కర్నూల్, మార్చి 7 ప్రజా జ్యోతి

జన ఔషదీ మందులను ప్రోత్సహించాలని నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. రఘు అన్నారు. శుక్రవారం జన ఔషధీ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో జన ఔషదీ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్.వెంకట దాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చవకగా అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉంచిందని, ప్రజా ప్రయోజనం కోసం జన ఔషదీ దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్యులు సూచించిన ప్రకారం మందులను జన ఔషధ దుకాణాల్లో కొనుగోలు చేసి 30 నుంచి 80% ఆర్థికంగా పొదుపు చేసుకోవాలని అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషదీ దుకాణాలలో లభించే మందులు తక్కువ




ధరలు ఉండడం వల్ల సరిగా పని చేయవని అపోహలో ఉన్నారని, బ్రాండెడ్ కంపెనీ తయారు చేసే మందులతో సమానంగా పనిచేస్తాయని అన్నారు. సూపరిటెండెట్ డాక్టర్ రఘు మాట్లాడు తు జన ఔషదీ మందుల పై అపోహలు లేకుండా ప్రతి ఒక్కరు వాడాలని అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్, డాక్టర్ సంతోష్ అభిరామ్,ఆర్.శ్రీనివాస్, నరసింహ, డెస్క్ ఇంచార్జ్ టీ.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## డిజె సౌండ్లతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్

చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి):

డీజే సౌండ్లతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలో నాలుగో తేదీన అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నిషేధిత డీజేని ఉపయోగించి పార్టీ చేసినందుకు చేవెళ్లకు చెందిన నాయక్, ఆపరేట్ చేసినందుకు హరిశ్వర్ మీద ఓనర్ శివల మీద కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఒక్కొక్కరికి 6000 చొప్పున మొత్తం 18 వేల రూపాయల జరిమానా విధించారని చెప్పారు. జరిమానా కట్టని యెడల 7 రోజుల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... డీజే తో ఇళ్లలో వృద్ధులు, చిన్నారులు అనే ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.డీజే వాడి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల మండల ప్రజలకు తెలిపారు.



## ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలి సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్

- గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీఓకు మెమోరాండం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**యాచారం, మార్చి 07 (ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లింపు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎంపీవో శ్రీలతకు సీఐటీయూ ఆధ్వర్యంలో మెమొరాండం అందజేశారు. అనంతరం చందు నాయక్ మాట్లాడారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించి వేతనాలు పెంచాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పన,



బెనిఫిషరీ ద్వారా రూ. 5 లక్షలు చెల్లింపు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పన, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లు నమోదు చేసి వేతనాలు ఇవ్వడం, పంచాయతీ అవసరాల ప్రాతిపదిక కార్మికుల పెంపు, ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయింపు తో పాటు ఇతర పలు డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. లేని క్రమంలో నిరవధిక సమ్మెకు సిద్ధమవు తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మెమోరాండం అందజేసిన వారిలో పలువురు నాయకులు ఉన్నారు.

# ఎడిటర్ సుధాభాస్కర్‌కు పితృవియోగం

–నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**కుత్బుల్లాపూర్ మార్చి 7(ప్రజా జ్యోతి )**

నవ తెలంగాణ ఎడిటర్ ఆర్. సుధా భాస్కర్ తండ్రి, మాజీ వెయిట్ లిఫ్టర్, ఇన్సూరెన్స్ యూనియన్ మాజీ నేత ఆర్. జనార్ధన్ రావు (93) శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ గాంధీనగర్‌లోని తన స్వగృహంలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు సతీమణి ఆర్. ఇంద్రావతి, ఇద్దరు కుమారులు ఆర్. సుధాభాస్కర్, ఆర్.రఘు, కుమార్తె సరళ ఉన్నారు. ఆయన మృత దేహాన్ని వైద్యపరిశోధనల నిమిత్తం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు. జనార్ధన రావు భౌతిక కాయాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య.. జనార్ధన్ రావు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాధిక, కార్యదర్శి సలీమా తదితరులు కూడా నివాళులర్పించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, నవతెలంగాణ సీజీఎం పి.ప్రభాకర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్కరాములు, పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, టి.సాగర్, జ్యోతి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి,



ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా, సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ సీనియర్ నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్‌బాబు, ఐలూ ఉపాధ్యక్షులు పార్థసారధి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బాబూరావు,ఎస్.వీ.రమ, భూపాల్, జె.వెంకటేశ్ తదితరులు నివాళులర్పించారు.

## కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తాను కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి మిగిలి ఉన్న సి.సి రోడ్లు మరియు భూగర్భ డ్రైనేజీ లైన్లు లేని విధులలో పర్యటించి ,ఇంకా కాలనీలో మిగిలిన సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శివం హిల్స్ కాలనీ పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్ మరయు పవర్ బోర్ సుమారు 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని. అదేవిధంగా రోడ్ నెంబర్ 3లో ఉన్న



పార్క్‌లో సుమారు రూ:– 1.20 లక్షల వ్యయంతో 700 ఫీట్స్ తో వేసిన బోర్‌కు 5 హెచ్ పి మోటర్ వేయించడం జరిగిందని తెలియజేశారు. రోడ్డు నెంబర్4 లో సుమారు రూ 13.లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ లైన్ కూడా తొందరలో నిర్మించుకోబోతున్నామని తెలియజేస్తూ, మిగిలి ఉన్న రోడ్డు నెం:– 6,7,11 19 లో నూతన సి.సి రోడ్డును కూడా తొందర్లోనే వేయించి నూతన రోడ్లను వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు యాస. శ్యాంసుందర్ రెడ్డి.కొండ శ్రీనివాస్ గౌడ్, మోహన్ రెడ్డి,సత్యం రెడ్డి, నర్సిరెడ్డి, రత్నాకర్ రెడ్డి, గౌతమ్, రామలింగం రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇంద్రారెడ్డి మరియు బిజెపి నాయకులు గంట్ల. ఎల్లారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్, సాయిరామ్ గౌడ్, జయతేజ, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిమౌలిక వసతుల కల్పనతోనే నియోజకవర్గం సమగ్రాభివృద్ధి

– బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 7(ప్రజా జ్యోతి )**

126 – జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ – ఏ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్‌పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనతోనే సమా గ్రాభివృద్ధి సాధ్యమని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జగద్గిరి గుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృష్ణ, షిర్డి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శశిధర్ ముదిరాజ్, కాలనీ వాసులు బాబు గౌడ్, విఠల్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, యాదిరెడ్డి, జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిరాజ్ గోపాల్ అమల 29వ వార్షికోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ అమల 29వ వార్షికోత్సవం సందర్భంగా వారిని కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి దేవాలయ మాజీ చైర్మన్ నల్ల రఘు మారెడ్డి గోపాల్ అమల దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి తినిపించివారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియ జేసినారు అలాగే చంపాపేట్ సీనియర్ నాయకురాలు ఊరకొండ రమాదేవి నర్మదా శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువకుడు అదృశ్యం కేసు నమోదు

చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి):



ప్లైవుడ్ షాప్ లో పనిచేస్తున్న వ్యక్తి అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హీర్ సింగ్మా ప్లైవుడ్ షాప్ నడుపుతూ జీవిస్తు న్నాడు. ఇతని దగ్గర గత మూడు నెలలుగా జస్వంత్ సింగ్ తండ్రి లుంజీ సోలంకి వయస్సు 18 సంత్సరాలు షాప్ లో పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే మార్చి 6న రాందేవ్ ప్లై వుడ్ షాప్ కి పనికి వచ్చాడు. జాశ్వంత్ సింగ్ సాయంత్రం 04.00 గంటలకు తన రూమ్ కి వెళ్లిపోయాదని యజమాజీ పని ముగించుకుని రూమ్ కి వెళ్లి పోయదానికి తెలిపారు. రూమ్ కు వెళ్లి చూదగా జశ్వంత్ సింగ్ కనిపించలేదు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. తనకోసం రాత్రి మొత్తం వెతికిన ఆచూకీ లభించలేదని ఫిర్యాదు దారుడు హీర్ సింగ్మా తండ్రి జబ్బర్ సింగ్ ఫిర్యాదు మేరకు చేవెళ్ళ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలి

మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రిన్సిపల్ సుష్మారెడ్డికి ఘనంగా సన్మానం




యాచారం, మార్చి 07 (ప్రజాజ్యోతి):

అధ్యాపకురాలు నుండి ప్రధానోపాధ్యాయురాలిగా వృత్తిలో ప్రయాణం కొనసాగిస్తున్న మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపల్ సుష్మారెడ్డిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షైనీర్ కరాటే, యోగ సంస్థ నిర్వాహకులు ఆమెను ఆదర్శ మహిళగా ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాదారు. ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో తన ప్రతిభను కనబరుస్తూ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత సుష్మా రెడ్డి ది అన్నారు. పాఠశాలకు ప్రిన్సిపాల్గా తన వృత్తిని నిర్వహిస్తూ ఎందరో విద్యార్థులకు సుష్మా రెడ్డి ఆదర్శవంతంగా నిలవడం అభినందనీయమన్నారు. సుష్మా రెడ్డి ఒక గొప్ప మహిళగా నారీశక్తిగా భావించి సన్మానిస్తున్నామన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ గ్రాండ్ మాస్టర్ జెకె తెలంగాణ చీఫ్ ఇన్స్ట్రక్టర్ సుదర్శన్, కరాటే మాస్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఫుట్ బోర్డు పై నుండి జారీ పడి యువతి దుర్మరణం

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి07(ప్రజా జ్యోతి)

ఆర్టీసీ బస్సు ఫుట్ బోర్డు పైనుండి జారీపడి ఓ యువతి దుర్మరణం పాలైన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లెల్లగూడ అంబేద్కర్ నగర్ కు చెందిన సోలిపేట దివ్య(25)అనే యువతి బ్యూటీ పార్లర్ లో ఉద్యోగిగా పనిచేస్తుంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 8:30 గంటల సమయంలో సోలిపేట దివ్య తాను ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు(TS 07 UN 6057) నాగార్జున సాగర్ జాతీయ రహదారి ఇంజాపూర్ కట్టనుండి సాగర్ రింగ్ రోడ్డు వైపు వెళుతున్న క్రమంలో వీఎంఆర్ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకోగానే ఫుట్ బోర్డు పైన ప్రయాణిస్తున్న సోలిపేట దివ్య అకస్మాత్తుగా బస్సు నుండి కిందకు జారిపడడంతో ఆర్టీసీ బస్సు వెనుక టైరు బలంగా తగలడంతో దివ్య తల ఎడమ కన్ను పుర్రె కు తీవ్ర గాయం అయ్యి రక్తస్రావం కావడంతో చికిత్స నిమిత్తం వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఉదయం 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ను అదుపులోకి తీసు కోవడం జరిగిందని మృత దేహాన్ని మార్చురీలో భద్రపరి చేందుకు ఉస్మానియా ఆసుపత్రికి తరలించా మని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు వనస్థలిపురం ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు.



# రైతులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేసిన కలెక్టర్

కొడంగల్ మార్చి 07 ప్రజా జ్యోతి న్యూస్ :

ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేటకు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహశీల్దార్ కిషన్లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే దఫాలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేదుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచిం చారు. దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252లో 24 మంది రైతులు 32 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్కు కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కుకు భూములను కేటాయించిన రైతులకు నష్ట పరిహారం కింద 6.44 కోట్ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.



# నూతన చెక్ డ్యామ్ నిర్మాణానికి స్థల పరిశీలన

కోహెడ, మార్చి 07 (ప్రజా జ్యోతి):

కోహెడ మండలంలోని బస్వాపూర్ మొయతుమ్మెద వాగు వద్ద నూతన చెక్ డ్యామ్ నిర్మాణం కోసం అధికారులు స్థల పరిశీలన నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇరిగేషన్ అధికారులు సుమతి, రేష్మా, రవిష్ స్థలాన్ని పరిశీలించి, చెక్ డ్యామ్ నిర్మాణానికి అనుకూలతలు పరిశీలించారు. ఈ సందర్భంగా, గ్రామస్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో సమావేశమై చెక్ డ్యామ్ నిర్మాణంపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీటి సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తాటిపాముల ప్రవీణ్, ఉపాధ్యక్షులు తాడెం శంకర్, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, కుర్ర మల్లయ్య, లింగం గౌడ్, మాజీ సర్పంచ్ సత్తయ్య, సింగరయ్య, పాలెం శ్రీనివాస్, బుర్గుల శ్రీనివాస్, బండి సంపత్, శ్రీనివాస్, సమ్మయ్య, గ్రామస్థులు గణేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్య స్నేహితులు

కోహెడ, మార్చి 07 (ప్రజా జ్యోతి):

చిన్ననాటి మిత్రుని ఆకస్మిక మృతితో చలించిపోయిన బాల్య స్నేహితులు, అతని కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. కోహెడ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో 2000-2001 బ్యాచ్లో చదివిన చెంచెల సంపత్ (రేగొండ గ్రామం, చిగురుమామిడి మండలం) ఇటీవలే ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడిపోయి మరణించాడు. ఈ విషాదకర సంఘటన తెలిసిన అతని సహాధ్యాయులు, మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని ,సహాయానికి ముందు కొచ్చారు. బాల్యస్నేహితులు కలిసి రూ. 1 లక్ష సేకరించి, ఆ మొత్తాన్ని మృతుడి ఇద్దరు ఆడబిడ్డల పేరు పై పోస్ట్ ఆఫీసులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. శుక్రవారం రోజు ఈ బాండ్ను మృతుడి భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా బాల్య స్నేహితులు మాట్లాడుతూ, "చిన్ననాటి మిత్రుడిని కోల్పోవడం మాకెంతో బాధాకరం. కానీ, అతని కుటుంబానికి కొంత సహాయం చేయగలిగినందుకు సంతృప్తిగా ఉంది. స్నేహం అనేది జీవితాంతం నిలిచే గొప్ప బంధం" అని భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రమేష్, కనకం రమేష్, ఆరె కిశోర్, వేల్పుల మహేష్ బాబు, బందెల అజయ్, వేముల శ్రీనివాస్, మేకల సంపత్, మేకల అనిల్ తదితర బాల్య స్నేహితులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందగా విజయోత్సవ సంబరాలు

**రాయపోల్ మార్చి 7 ప్రజా జ్యోతి:**

ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ నియోజక వర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ఘనవిజయం సాధించిన సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో విజయోత్సవ సంబరాలు ఎలుకల్ బూత్ అధ్యక్షులు సింగరాతి స్వామి వెంకటేష్ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయపోల్ మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలు రాష్ట్రంలో అధికారం రావడానికి శుభపరిమాణం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బీజేపీ విజయం సాధిస్తుంది అని. కాంగ్రెస్ ప్రభుత్వంను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ బిజెపి పార్టీ అని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో యెల్కల్ భూత్ అధ్యక్షులు సింగరాతి స్వామి, వెంకటేష్, బర్కం శ్రీనివాస్, జాల లింగం, పేర్క ప్రసాద్, జాల అనిల్, వడ్లకొండ ప్రవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయాలి





- ప్రసిద్ధ ఎఫ్పిఓ అందరికీ ఒక రోల్ మోడల్ గా నిలవాలి
- రైతులకు అందుబాటులో ఉండాలి
- ప్రాసెసింగ్ యూనిట్లపై అన్వేషణ చేయాలి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**హుస్నాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో పార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడానికి పైలెట్ ప్రాజెక్టు గా ఎంచుకున్న ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సిఈఓ, డైరెక్టర్లు, అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వచించారు. ఎఫ్ బిఓ లను వ్యాపార లావాదేవీలు, బలోపేతం చేయడానికి సూచనలు, మార్కెట్ సౌకర్యాలను అందించడం కోసం కృషి కల్ప ఫౌండేషన్ పనితీరును అడుగుతూ వారు నిర్ణీత వ్యవధి లోపు మార్కెట్ సౌకర్యాలను పూర్తి స్థాయిలో నేర్చుకుని స్వతహాగా చేయగలగాలన్నారు. స్థానికంగా ఏం పంటలు పండిస్తున్నారనే విషయాలను తెలుసుకుని రాష్ట్రం లొ వివిధ మార్కెట్ లొ ధరలను గూర్చి అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులకు గుర్తించి మనం ఎలాంటివి పంటలను ఎగుమతి చేయడం లాంటి విషయ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలని తెలిపారు. ప్రసిద్ధ ఎఫ్ బీఓ అందరికీ ఒక రోల్ మోడల్ గా నిలవాలన్నారు. స్టార్ట్ అప్ కంపెనీలు అందుబాటులోకి ఉన్నవాటిని స్థానిక అవసరాల మేరకు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్క డైరెక్టర్ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలి. అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు ఏది పెడితే బాగుంటదో అన్వేషణ చేయాలని సూచించారు.

**అంతకపేట పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన:**

ఆక్కన పేట మండలంలోని అంతకపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో నిర్మాణ్ సంస్థ సౌజన్యంతో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న కంప్యూటర్ ల్యాబ్ పనులను పరిశీలించారు. ల్యాబ్ పనులు దాదాపు పూర్తిగా వచ్చాయని 21 కంప్యూటర్లు పాఠశాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నందున వచ్చే ఏడాది అధిక సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందానికి తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న పలు సౌకర్యాలను తెలుపుతూ ఆయా తల్లిదండ్రులను ప్రేరేపించి ముఖ్యంగా ఈ పాఠశాలలో కాకుండా వేరే ఒక పాఠశాలలో పిల్లలు పంపించేందుకు గల కారణాలను వారి నుండి రాబట్టాలని తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు కాసేపు ముచ్చటించారు. అతి త్వరలో బోర్డు ఎగ్జామ్ ఉన్నందున ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని తెలిపారు. ఒత్తిడి గురికాకుండా ఉండాలంటే చదివిన సబ్జెక్ట్ క్షుణ్ణంగా ఏకాగ్రతతో చదవాలని పై స్థాయిలో వెళ్ళడానికి 10వ తరగతి ఒక పునాది లాంటిదని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది మీకు ఈ పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి విధంగా చదవాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు.

**ఐఓసీ కార్యాలయంలో సమీక్ష సమావేశం:**

హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో హుస్నాబాద్, కోహెడ మండలాల్లో రంగనాయక సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ల యొక్క కాలువల భూసేకరణ, నేషనల్ హైవే పనులు ఆగిన చోట భూసేకరణ, హుస్నాబాద్ లో నిర్మించబోతున్న పలు ప్రభుత్వ భవనాల భూసేకరణ గురించి ఆర్డీవో రామ్మూర్తి, తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించి భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలని తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణ్ణి...

**మనోహరాబాద్, మార్చ్ 07 ( ప్రజా జ్యోతి)**

కుచారం గ్రామంలో జడ్ పి ఏచ్ స్ హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థిని విద్యార్థుల కు పరీక్షా కోరకు అవసరం అయినటువంటి పరీక్షా ప్యాడులు కంపాక్స్‌లు పెనులు పెన్సీలు గుజ్జు రఘు, ఇపియడం జరిగింది.అలాగే వేసవి కాలం మొదలవడం తో నీలు చల్లగా తాగడానికి కుండలు రోజు మినరల్ నీలు కావాలి అని హెడ్మాస్టర్ మేడమ్ కోరడం తో రఘు, సరే మడం అని చెప్పి రోజు ఫ్రీగా మినరల్ నీలు వేసవికాలం అయిపోయేవరకు స్కూల్‌లో పోయిస్తన్ను అని చెప్పి రోజు నీలు పోయిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ టీచర్స్ స్టాప్ గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయి రెడ్డి, నేచర్ ఐకాన్ టీం సభ్యులు జ్ఞానేశ్వర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# పొగుట్టుకున్న సెల్ ఫోన్లు (సీఈఐఆర్) పోర్టల్ సహాయంతో (10 సెల్ ఫోన్లు)బాధితులకు అందజేసిన ఎస్సై.




**కొడంగల్ మార్చ్ 07 ప్రజా జ్యోతి న్యూస్:**

కొడంగల్‌కు చెందిన చంద్రశేఖర్ వాన్ ప్లస్,కస్తూర్ పల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ అప్జల్ మొట్రోల,చిట్లపల్లి గ్రామనికి చెందిన బిచ్చప్ప వాన్ ప్లస్,మైసమ్మ తండాకు చెందిన శంకర్ వివో వీ27, కొడంగల్ కు చెందిన డి.రాజు రెడ్ మీ,రేగడిమైలారంకు చెందిన చైతన్య వన్ ప్లస్,కొడంగల్ కు చెందిన చెన్నకేశవులు సంసాంగ్, ఐనన్ పల్లి కి చెందిన నర్సింలు రియాల్ మీ ,మరో ఇద్దరు తమ సెల్ ఫోన్లు పోయినట్లు బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోయిన సెల్ ఫోన్లను (సీఈఐఆర్) పోర్టల్ సహాయంతో సెల్ ఫోన్లను ట్రాక్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో బాదితులకు అందించినట్లు ఎస్సై జీవి .సత్య నారాయణ తెలిపారు. ఫోన్లు అందుకున్న బాధితులు ఎస్సై మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# ఈ నెల 12న తాండూర్ లో మెగా జాబ్ మేళా

**-గ్లోబల్ యువతరం ఫౌండేషన్ ప్రతినిధుల వెల్లడి**

**తాండూర్ మార్చి 7 ప్రజా జ్యోతి:**

తాండూర్ పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 12 నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పీపుల్స్ డిగ్రీ కళాశాల యాజమాన్యంతో పాటు, గ్లోబల్ యువతరం ప్రతినిధులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని నిరుద్యోగులు, డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడ ఈ సదవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు . ఇట్టి జాబ్ మేళాకు 18 సంవత్సరాల నుంచి 35 ఏండ్ల లోపు యువతి , యువకులు 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ అర్హత కలిగిన వారు వివిధ కంపెనీల లో ఉద్యోగ అవకాశాలు ఉండడంతో మెగాజాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఒకేషనల్ కోర్స్ వృత్తి విద్య పూర్తి చేసిన వారిలో ఎం ఎల్ టి, డి ఎం ఎల్ టి, ఎంపీహచ్ డబ్లు డిప్లొమా పాలిటెక్నిక్ డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎంసిఎ, బీటెక్ చదివిన వారికి కూడ ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్స్ 9652100231, 8465970580 .కు సంప్రదించాలని కోరారు.

# జవాన్ అడ్ల శ్రీకాంత్ రెడ్డికి నివాళులు

**రాయపోల్ మార్చ్ 07 ప్రజా జ్యోతి:**



సిద్దిపేట మండలం రామంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ అడ్ల శ్రీనివాస్ అకాల మరణం చెందాడని తెలుసుకొని సిద్దిపేట జిల్లా సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బందెల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సైనికులు ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీకాంత్ రెడ్డి మృతదేహం పై జాతీయ పతాకం తో గౌరవించారు. తదానంతరం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జవాన్ శ్రీకాంత్ రెడ్డి కుటుంబానికి అసోసియేషన్ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లికార్జున్, ట్రెజరీ డీ జోజి, జనరల్ సెక్రటరీ నీల చంద్రం తదితరులు పాల్గొన్నారు.